

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

నేడే పోలింగ్... అంతా సిద్ధం...

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 12 నియోజకవర్గాల్లో నేడు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు అవసరమైన అ న్ని కట్టుదిట్టమైన చర్యలు జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు చేపట్టారు. ఇందుకు అవసరమైన సిబ్బందిని, సదుపాయాలు ఏర్పాటు చేశారు. బుధారం సాయంత్రం వరకే పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన ప్రాంతాలకు తరలివచ్చారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు బందోబస్తుతో నిఘా పెట్టారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తున్నారు. నేడు ఉదయం 7గంటల నుంచి 5గంటల వరకు పోలింగ్ జరగనుంది. నేడు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 2958190మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో వికలాంగులకు, వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇందుకు గాను 3534 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-విలేకర్లు

నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం ఓట్లు
భూపాలపల్లి	317	135884	137743	184	273633
ములుగు	303	111153	115190	23	226366
జనగామ	277	118160	118939	9	237108
స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ)	290	123675	125479	1	249155
పాలకుర్తి	294	125308	126172	10	251490
మహబూబాబాద్(ఎస్టీ)	283	124849	128456	57	253342
డోర్నకల్(ఎస్టీ)	256	108210	111046	8	219264
వరంగల్ తూర్పు	230	120323	125621	338	246282
వరంగల్ పశ్చిమ	484	137139	139976	10	277125
నర్సంపేట	283	114358	117815	6	238179
వర్ధన్నపేట(ఎస్సీ)	278	132736	136441	15	269192
పరకాల	239	106451	110601	2	217054
మొత్తం	3534	1458246	1493479	663	2958190

నువ్వా ? నేనా..?


- ఉమ్మడి వరంగల్‌లో హెూరాహెూరీ పోరు
- పోలింగ్‌కు రంగం సిద్ధం... అభ్యర్థుల్లో ఉత్కంఠ

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో శాసనసభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో ద్విముఖ పోటీ నెలకొంది. ప్రధానంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య హెూరాహెూరీ పోరు జరుగనుంది. ఈ ఎన్నికలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డిలకు వయస్సురీత్యా చివరి ఎన్నికలను రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో వారు ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. 12 నియోజకవర్గాల్లో ప్రధానంగా పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ), వర్ధన్నపేట (ఎస్సీ), పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో నువ్వా ? నేనా ? అన్నట్టుగా పోటీ నెలకొంది. బిఆర్ఎస్ ప్రభుత్వంపై జిల్లా వ్యాప్తంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలపై, వారి అనుచరులపై వున్న వ్యతిరేకతతో ఈసారి బిఆర్ఎస్‌కు ప్రతికూల వాతావరణం కనిపిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గురువారం ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం కానుండడంతో అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సాయంత్రం 5గంటల వరకు కొనసాగే పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించడానికి ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఓటింగ్ శాతాన్ని ప్రధానంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పెంచడానికి పలు చర్యలు తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులు తమ భవిష్యత్తును తేల్చే పోలింగ్ గురువారం జరుగనుండడంతో ఉత్కంఠలో వున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు బిఆర్ఎస్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి టిఆర్ఎస్ అత్యంత ప్రజాదరణ కలిగిన పార్టీగా కొనసాగింది. తాజాగా టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మారిన నేపథ్యంలో జరుగుతున్న ఈ ఎన్నికలు అటు బిఆర్ఎస్‌కు, ఇటు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారాయి. గత రెండు నెలలుగా జరిగిన ప్రచారం, సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో అభ్యర్థులు తమ రాజకీయ భవిష్యత్తుకు జరుగుతున్న ఈ ఎన్నికల ఫలితాలపై ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

(ఫైల్)



జనగామ :

జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పోటీపడుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని తప్పించి బిఆర్ఎస్ 'పల్లా'కు పార్టీ టికెట్ ఇచ్చింది. ఇది 'ముత్తిరెడ్డి'లో అసంతృప్తిని నింపింది. పార్టీ నాయకత్వం అసంతృప్తిని చల్లార్చి 'ముత్తిరెడ్డి'కి ఆర్టీసి ఛైర్మన్ పదవినిచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి స్థానికుడు కావడం ఆయనకు బలంగా మారింది. గతంలో 'ముత్తిరెడ్డి', ఇప్పుడు 'పల్లా' స్థానికేతరులు కావడం బిఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారగా, 'కొమ్మూరి' స్థానికుడు కావడం ఆయనకు కలిసొచ్చింది.

పాలకుర్తి :

పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినీరెడ్డి పోటీపడుతున్నారు. యశస్వినీరెడ్డి రాజకీయాలకు కొత్త కాగా, ఆమె అత్తమామలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, రాజేందర్‌రెడ్డిలు ఎన్ఆర్ఐలు. తొలుత ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేయాలని భావించి నెలరోజులపాటు గ్రామస్థాయిలో ప్రచారం చేసింది. తీరా ఝాన్సీరెడ్డికి పౌరసత్వం రావడంలో జాప్యం జరగడంతో ఆమె స్థానంలో తన కోడలు యశస్వినిరెడ్డిని, ఝాన్సీరెడ్డి రంగంలోకి దించింది. 6 సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచిన 'ఎర్రబెల్లి'తో రాజకీయ అనుభవం లేని యశస్వినీరెడ్డి ఢీకొనడం ఆసక్తికరంగా మారింది. ఇక్కడ పోటీ నువ్వా ? నేనా ? అన్నట్టుగా మారింది.

స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ) :

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ డిప్యూటీ సిఎం కడియం శ్రీహరితో కాంగ్రెస్ అభ్యర్థి సింగాపురం ఇందిర పోటీ పడుతున్నారు. గత ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 'సింగాపురం' ఓడిపోయింది. దీంతో ఆమెపై సానుభూతి వుంది. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు పార్టీ టికెట్ ఇవ్వలేదు. దీంతో ఆయనలో తీవ్ర అసంతృప్తి వుంది. రాజకీయ అనుభవజ్ఞుడైన 'కడియం'తో ఇందిరా పోటీ చర్చనీయాంశంగా మారింది. ఈ నియోజకవర్గంలో 'మాదిగ' సామాజికవర్గం ఓట్లు అధికంగా వుంటాయి. అదే వర్గానికి చెందిన 'సింగాపురం' ఈసారి విజయావకాశాలు అధికంగా వుంటాయని పరిశీలకులు భావిస్తున్నారు. 'కడియం' మాదిగ ఉపకులాలకు చెందిన వారు కావడం గమనార్హం. బీఆర్ఎస్ రెండు వర్గాలుగా చీలిపోవడం ఆ పార్టీకి ఇబ్బందికరంగా మారింది.

వర్ధన్నపేట(ఎస్సీ) :

వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అరూరి రమేష్ మూడోసారి బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పదవీ విరమణ చేసిన ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు బరిలోకి దిగారు. మూడోసారి విజయం సాధించి

మిగతా 2లో...



ఏజెన్సీలో హై అలర్ట్

- యాక్షన్ టీం కదలికల నేపథ్యంలో
- డ్రోన్ కెమెరాలతో ఛత్తీస్‌ఘడ్-తెలంగాణ సరిహద్దుల్లో జల్లెడ
- గోదావరి పరివాహక ప్రాంతాల్లో పోలీసుల డేగ కన్ను

మెయిన్‌లో...





ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి

8లో...

అనుదినం... జనస్వరం

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం నవంబర్ 30, 2023 www.navatelangana.com



నువ్వా ? నేనా..?

హ్యాట్రిక్ సాధించాలని చూస్తున్న 'అరూరి'కి అసమ్మతి తీవ్రంగా ఇబ్బందికరంగా మారింది. ఈ నియోజకవర్గంలో రాజకీయాలను శాసించే ఒక కులానికి చెందిన నేతలు 'అరూరి'ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బిఆర్ఎస్‌లోనూ కోవర్టులున్నారన్న ప్రచారం జరుగుతుంది. రెండుసార్లు 80-90 వేల పైచిలుకు భారీ మెజార్టీతో గెలిచిన 'అరూరి' ఈసారి విజయం నాదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



వరంగల్ పశ్చిమ :

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ముఖాముఖి పోటీపడుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా నాయిని రాజేందర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. బిఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్, హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఇద్దరూ పోటీపడడం ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ జంగారాఘవరెడ్డి ఎట్టకేలకు మద్దతునివ్వడం 'నాయిని'కి ఉపశమనం కలిగించింది. ఐదోసారి ఎమ్మెల్యేగా గెలవాలని 'దాస్యం' ఉవ్విళ్లూరుతున్నారు. వీరిద్దరి మధ్య పోటీ నువ్వా ? నేనా ? అన్నట్టుగా వుంది.

వరంగల్ తూర్పు :

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా, మాజీ మంత్రి కొండా సురేఖ మరోమారు పోటీకి దిగింది. ఇక్కడ గత ఎన్నికల్లో విజయం సాధించిన బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపనేని నరేందర్ పోటీలో వున్నారు. ఈ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలవాలని 'కొండా' తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. బిఆర్ఎస్‌లో 'నన్నపనేని'కి కీలక నేతలు సహకరించడం లేదన్నది బహిరంగరహస్యమే. 'నన్నపనేని' అందర్నీ కలుపుకుపోవడం లేదన్న ఆరోపణలున్నాయి. దీంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అది ప్లస్‌పాయింట్‌గా మారింది. 'నన్నపనేని' వ్యవహారశైలిపై సొంత పార్టీలోనే తీవ్ర అసంతృప్తి వుంది. కార్పొరేటర్లలోనూ ఎమ్మెల్యే నరేందర్ పట్ల తీవ్ర అసమ్మతి వుండడం గమనార్హం. దీంతో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సైతం ఇక్కడ గట్టి పోటీనిస్తున్నారు.

పరకాల :

పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చల్లా ధర్మారెడ్డి బరిలోకి దిగారు. కాంగ్రెస్ అభ్యర్థిగా, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. 'రేవూరి' గతంలో నర్సంపేట నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. తాజాగా పరకాల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలస్యంగా 'రేవూరి'ని రంగంలోకి దించింది. ఇక్కడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డిల మధ్య పోటీ ఉత్కంఠభరితంగా వుంది. పూర్వరంగంలో టిడిపిలో రాజకీయారంగేట్రం చేసి ఈ ఇద్దరు నేతల మధ్య పోటీ నువ్వా ? నేనా ? అన్నట్టుగా వుంది. 'రేవూరి'ని కాంగ్రెస్ ఆలస్యంగా రంగంలోకి దింపింది. ఇక్కడ పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఎట్టకేలకు 'రేవూరి'కి మద్దతు ఇచ్చి ప్రచారం చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ నువ్వా ? నేనా ? అన్నట్టుగా వుంది. ఇక్కడ బిజెపి అభ్యర్థిగా డాక్టర్ కాళీ ప్రసాద్ కూడా గట్టి పోటీనిస్తున్నారు.

నర్సంపేట :

నర్సంపేట నియోజకవర్గంలో రెండోసారి బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రంగంలో వున్నారు. వీరిద్దరు పోటీ చేయడం ఇది రెండోసారి. 'పెద్ది' విజయం సాధించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో 'దొంతి' ఇండిపెండెంట్‌గా పోటీ చేసి విజయం సాధించిన విషయం విదితమే. ఈసారి వీరిద్దరి మధ్య పోటీ హోరాహోరీగా సాగనుంది.

ములుగు (ఎస్టీ) :

ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ధనసరి అనసూయ ఎలియాస్ సీతక్క పోటీ చేస్తున్నారు. సీతక్కకు పోటీగా బిఆర్ఎస్ పార్టీ జడ్పీ ఛైర్‌పర్సన్ బడే నాగజ్యోతిని రంగంలోకి దింపింది. ఇద్దరూ ఆదివాసీ బిడ్డలే ఇక్కడ పోటీ పడుతుండడం గమనార్హం. సీతక్క గతంలో జనశక్తి పార్టీ అజ్ఞాత దళంలో పనిచేసి లొంగిపోయి రాజకీయాల్లోకి రాగా, బడే నాగజ్యోతి కుటుంబసభ్యులకు మావోయిస్టు పార్టీ నేపథ్యం వుండడం ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కను ఓడించడానికి బిఆర్ఎస్ నేతలు సర్వశక్తులు ఒడ్డి పోరాడుతున్నారు. ఇద్దరు ఆదివాసీ బిడ్డల మధ్య పోరు ఉత్కంఠభరితంగా మారింది.

భూపాలపల్లి :

భూపాలపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి మరోమారు పోటీకి దిగారు. కాంగ్రెస్ అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణరావు పోటీ చేస్తున్నారు. వీరిద్దరి మధ్య పోటీ తారాస్థాయిలో వుంది. గత ఎన్నికల్లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుపై పోటీ చేసిన గండ్ర సత్తెన్న 7 వేల మెజార్టీతో ఓడిపోయారు. గత రెండు ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చి ఓడిపోయిన గండ్ర సత్యనారాయణరావు పట్ల నియోజకవర్గంలో సానుభూతి వ్యక్తమవుతుంది. ఈ ఇద్దరి నేతల మధ్య ఈసారి పోటీ హోరాహోరీగా వుంది.

మహబూబాబాద్ (ఎస్టీ) :

మహబూబాబాద్ నియోజకవర్గం ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. గత రెండు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీనే ఈ నియోజకవర్గాన్ని గెలుచుకుంది. బిఆర్ఎస్ అభ్యర్థిగా మూడోసారి పోటీ చేస్తున్న బానోతు శంకర్‌నాయక్ ఈ సారి విజయం సాధించి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ మురళీనాయక్ పోటీ చేస్తున్నారు. మురళీ సతీమణి గతంలో మానుకోట మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా పనిచేశారు. రాజకీయ కుటుంబం నుండి వచ్చిన మురళీ ఈ సారి బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌కు గట్టి పోటీనిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ కీలక నేతలు సిట్టింగ్ ఎమ్మెల్యే పట్ల తీవ్ర అసంతృప్తితో వున్నారు. వివాదాస్పదుడిగా మారిన శంకర్‌నాయక్ పట్ల ప్రజల్లోనూ వ్యతిరేకత వ్యక్తమవుతుంది.

డోర్నకల్ (ఎస్టీ) :

డోర్నకల్ నియోజకవర్గం ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోట. ఇక్కడ ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ధరంసోత్ రెడ్యానాయక్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఏడోసారి ఎమ్మెల్యేగా గెలిచి స్వర్గీయ యతిరాజారావు రికార్డును సమం చేయాలని భావిస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ పోటీ చేస్తున్నారు. ఈసారి స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి రామసహాయం సురేందర్‌రెడ్డి నేరుగా రంగప్రవేశం చేయడం రాజకీయాలను వేడెక్కించింది. తాజాగా బిఆర్ఎస్ అభ్యర్థి డిఎస్ రెడ్యానాయక్, సురేందర్‌రెడ్డిపై ఆరోపణలు చేయడంతో నియోజకవర్గంలో ఈసారి పోటీ రసవత్తరంగా మారింది. పలుమార్లు 'రెడ్యా' చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నడుమ నువ్వా ? నేనా ? అన్నట్టుగా వుంది.



వెబ్ కాస్టింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలన

- తుది దశ ఏర్పాట్లలో పక్కాగా ఏర్పాట్లు ఉండాలని ఆదేశం
- సర్వైలెన్స్ లోపాలు లేకుండా చూడాలని బాధ్యులకు సూచన

నవతెలంగాణ-ములుగు

ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన పోలింగ్ రోజున వెబ్ కాస్టింగ్ సక్రమంగా, సంపూర్ణంగా జరిగేలా సంబంధిత బాధ్యులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. నేడు ఉదయం ప్రారంభం కానున్న పోలింగ్ ప్రక్రియకు సంబంధించి తుది పర్యవేక్షణను బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు వంద శాతం పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల వాహనాలకు సంబంధించిన వాహనాల్లోని జీపీఎస్ ట్రాకింగ్, సర్వైలెన్స్ ప్రక్రియ, పోలింగ్ సిబ్బంది, వారి విధుల నిర్వహణలో సంబంధిత నోడల్ అధికారులు పూర్తి అలర్ట్‌గా ఉండాలని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన నివేదికలను సమయానుసారంగా పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారిని వినోద, ఈడీ ఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

పోలింగ్ కేంద్రాల్లో సజావుగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో సజావుగా పోలింగ్ నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. జూనియర్ కళాశాలలో దివ్యాంగుల కోసం, ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు, జడ్‌పిహెచ్‌ఎస్ గర్ల్స్ స్కూల్లో మహిళ పోలింగ్ స్టేషన్, వెంకటాపూర్‌లో మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగుల కోసం ట్రై సైకిళ్లు, ర్యాంపులు ఏర్పాటు చేశామని వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

ఓటు హక్కు ద్వారా రాజ్యాంగాన్ని రక్షించండి : ప్రొఫెసర్ గాదె సమ్మయ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచ చరిత్ర జ్ఞానపుటల్లో భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాజ్యాంగానికి ప్రత్యేక స్థానం ఉందని ప్రొఫెసర్ గాదె సమ్మయ్య అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొఫెసర్ మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారా రాజ్యాంగాన్ని రక్షించి ప్రజాస్వామ్య విలువలను, కాపాడాలని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. భారతదేశ త్రివర్ణ పతాకానికి ప్రతిరూపము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమని, దేశ ప్రజల ఆత్మగౌరవం భారతదేశ త్రివర్ణ పతాకం, దేశ ప్రజల రక్షణ భారత రాజ్యాంగం అన్నారు. అవివేకపు ఆలోచనలను భూభాగంలో కలిపి వేయగల శక్తి అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని అక్షరాలకు ఉందని స్పష్టం చేశారు. సామాన్యులకు ఓటు వేసే హక్కు అంబేద్కర్ కల్పించగా, సామాన్యుల ఓట్లతో చలామణి అవుతున్న నాయకులు రాజ్యాంగ సంస్మరణ, సవరణల అమలు కృషిని పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వజాతి మానవాళికి జాతీయ పతాకం ఎంత ప్రధానమో రాజ్యాంగ హక్కుల ప్రతిరూపం కూడా అంతే ముఖ్యమన్నారు.

ప్రజాస్వామ్యానికి పాతర...ప్రలోభాల జాతర

- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం



నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ నిర్ణయించింది. అందులో భాగంగా షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహణకు నామినేషన్ల ఆహ్వానం స్క్రూట్‌ని విత్‌డ్రాలు అన్ని షెడ్యూల్ ప్రకారమే జరిగాయి. అభ్యర్థుల ప్రచారం ఈనెల 28న మంగళవారం 5 గంటలకు ముగిసింది. ఎన్నికల నిబంధనల ప్రకారం వివిధపార్టీల, స్వతంత్ర అభ్యర్థులు ఎలాంటి ప్రచారాలు నిర్వహించకూడదు, ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ప్రవర్తించకూడదు. కానీ వివిధ ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల కోడ్ నిబంధనలను తుంగలో తొక్కి గ్రామాలు, పట్టణంలో ఓటర్లను వివిధ రకాలుగా ప్రలోభాలకు గురి చేస్తూ డబ్బులు మద్యమం పంచుతూ ప్రలోభాల జాతరకు తెర తీశారు.

బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా నిఘానేత్రంతో పరిశీలించాల్సిన అధికారులు పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేసిన తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం పైసలు పంచుతున్నట్లు తెలిసినప్పటికీ పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అభ్యర్థులు ఓటర్లను వివిధ రకాలుగా ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తుండడంతో ప్రజాస్వామ్య వాదులు ప్రజా సంఘాల నాయకులు ఆవేదన చెందుతున్నారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల నిర్వహణ జరగాలని ఎన్నికల కమిషన్ పకడ్బందీగా వ్యవహరించినప్పటికీ కింది స్థాయిలో పనిచేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వలన ఎన్నికల నిర్వహణ కొన్ని పార్టీల అభ్యర్థులకు దోహదపడే విధంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు.

శరణు ఘోషతో మార్మోగిన మత్స్యగిరిస్వామి ఆలయం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వాము లు అయ్యప్పస్వామి విగ్రహానికి ఆలయ కమిటీ చైర్మన్ గురుస్వామి సామల బిక్షపతి ఆధ్వ ర్యంలో పంచామత అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి అ య్యప్ప అష్టోత్త రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మో మోగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పసునూటి బిక్షపతి, సామల రవీందర్, దిడ్డి రమేష్, బొల్లపల్లి సదానందం, మార్త సుమన్, గోరంట్ల ప్రశాంత్, శ్రీధర్ రెడ్డి, క్రాంతి, రాము, ప్రవీణ్, విశాల్, వంశీకష్ణ పాల్గొన్నారు.

మతోన్మాదుల డిపాజిట్లు గల్లంతు చేసి ఓడించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఐనవోలు

మతోన్మాద బీజేపీకి డిపాజిట్ గల్లంతు చేసి ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. గర్నెపల్లి, వెంకటాపురం లో దర్శనాల సంపత్ కే నారాయణరెడ్డి అధ్యక్షతన పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఏం చుక్కయ్య హాజరై మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత క్రిస్టియన్స్, ముస్లిం మైనార్టీలపై హత్యలు అత్యాచారాలు దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతూ లౌకిక దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని కలిసిఉన్న అన్నిమతాల వారి మధ్య అల్లర్లుసృష్టించే ప్రయత్నం చేస్తున్నారని వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వరంగ సంస్థలన్నీటిని ఆయన మోడీ అనుచరులైన ఆదాని, అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని కారుచౌకగా అమ్మేశారని ఇలాంటి పార్టీలు దేశ ప్రజల సమస్యలు ఎలా పరిష్కరిస్తాయని వారు తీవస్థాయిలో మండిపడ్డారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలు ద్వారా వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసి రైతులను మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఇలాంటి పార్టీలను డిపాజిట్లు రాకుండా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సీపీఎం మండల కార్యదర్శి లింగయ్య మాట్లాడుతూ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సీపీఎం రాజ్యసభ సభ్యులు వాసుదేవా ఆచార్య ఈయన సతీమణి పార్టీ సీనియర్ నాయకులు తమిళనాడు రాష్ట్ర మాజీ కార్యదర్శి శంకరయ్య పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధర్మానాయక్, డీవైఎఫ్ఐ ఐనవోలు మండల అధ్యక్షులు మాదాసి సలీంరాజ్ కు సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అమర వీరులకు జోహార్లు అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం గర్నెపెల్లి గ్రామ సీపీఎం. పార్టీ కార్యదర్శిగా గబ్బెట రామ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, ప్రవీణ్, మేకరీ మోహన్‌రావు, అనిల్, నరసయ్య కవిత, నరేష్, రవి, రాయపురపు కొమురయ్య, జక్కుల నర్సయ్య, బొమ్మ కంటి యాకయ్య, మాదాసి యాకయ్య, మనమ్మ, వార్డు సభ్యులు దర్శనాల సుమలత, గబ్బెట మల్లికాంబ, మౌనిక, ఏశోబు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు తరలిన ఈవీఎంలు, సిబ్బంది







నవతెలంగాణ-పరకాల

నేడు జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ గాను జిల్లా కేంద్రంలోని ఏనుమాముల మార్కెట్ కేంద్రం నుండి బుధవారం పోలింగ్ బాక్స్ లతో ఎన్నికల అధికారులు, సిబ్బంది బయలుదేరి పరకాల మండలంలోని ఆయా గ్రామాలతో పాటు పట్టణ కేంద్రానికి చేరుకున్నారు. దీంతో ఎన్నికల నిర్వహణకు గాను స్థానిక ఎన్నికల అధికారులు పరకాల మండలానికి మొత్తం 45 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమఓటు హక్కును వినియోగించుకునే విధంగా పటిష్టమైన ఏర్పాట్లను చేశారు. అదేవిధంగా ఈవీఎం, వీవీప్యాడ్స్ సమర్థవంతంగా పనిచేసేలా కరెంటు, పోలింగ్ సమయంలో అంతరాయం కలగకుండా చూడాలని సంబంధిత కరెంట్ అధికారులకు తో పాటు మున్సిపల్ సిబ్బందికి, వైద్య సిబ్బందికి పోలింగ్లో పాల్గొనే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టారు. అదేవిధంగా స్థానిక పోలీస్ అధికారులచే పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తుగా సమస్య ఆత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎలాంటి గొడవలు జరగకుండా భారీ బందోబస్తు సిఆర్పిఎఫ్ జవాన్లతో ఏర్పాటు చేశారు. పరకాల నియోజకవర్గం మొత్తం ఓటర్లు 2,17,054 కాగా అందులో మహిళలు 1, 10,601 ,పురుషులు 1, 06,451 ఇతరులు రెండు కాగా మొత్తం 239 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించు కునేలా కట్టుదిట్టమైన చర్యలను చేపట్టారు.

శాయంపేట : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు బుధవారం సాయంత్రం పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్స్ లతో సహా పోలీ సుల సిబ్బంది భద్రత నడుమ చేరుకున్నారు. శాయంపేట సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి మౌలికసదుపాయాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శి రత్నాకర్, జిపి సిబ్బందిని సీఐ ఆదేశించారు. పోలింగ్ కేంద్రం గేట్ నుండి 100 మీటర్ల వరకు రోడ్డు కిరువైపులా సున్నంతో లైన్ వేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని నలుగురికి మించి గుంపులుగా ఉంచవ ద్దని పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలి : సీఐ రవిరాజు

ఆత్మకూర్ : తెలంగాణ రాష్ట్రంలో నేడు జరగనున్న శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు మండలంలోని వివిధగ్రామాలకు పోలింగ్ సిబ్బంది భద్రతా సిబ్బంది బుధవారం నాటికి చేరుకున్నట్లు స్థానిక సీఐ రవిరాజు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ నిర్వహించుకోవాలని ప్రజలకు వివిధ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద 144 సెక్షన్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వందశాతం ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు ప్రసాద్, రాజేష్ రెడ్డి పోలింగ్ సిబ్బంది, బీఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముల్కనూర్ మహిళకు ఎర్రబెల్లిలో ఓటు



భీమదేవరపల్లి : ఓటరు జాబితాల రూపకల్పన, మార్పులు, చేర్పుల్లో అధికా రుల ప ర్యవేక్షణ లోపంతో బీఎల్‌వోల నిర్లక్ష్యంస్పష్టంగా కనిపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించు కోవాలన్న ఓటర్ల కలలు నెరవే ర డం లేదు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూ రు లో పలువురు ఓటర్ల ఓట్లు ఇక్కడగల్లంతై వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో ప్రత్యక్షమయ్యాయి. దీంతో తమ ఓటుహక్కును ఎక్కడ వినియోగించుకోవాలో అర్థంకాకతలలు పట్టుకుంటున్నారు. ముల్కనూర్ గ్రామానికి చెందిన బొల్లంపల్లి అపర్ణ తమ ఓటర్ స్లిప్ రాకపోవడంతో ఆన్లైన్ సెంటర్లో చెక్ చేసుకోగా వేలేరు మండలం ఎర్రబెల్లిలో ఓటు ఉన్నట్లు తెలు సుకొని ఆశ్చర్యానికి గురయ్యారు. సొంత గ్రామం ముల్కనూర్ అయితే ఎర్రబెల్లికి వెళ్లి ఓటు వేయడం ఎట్లా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంగళ లక్ష్మి, వెంగళ రాఘవేంద్ర చిదురాల రాధికలతోపాటు పలువురికి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయలేదని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- పర్వతగిరి ఏడీఈ చంద్రమౌళి

నవతెలంగాణ-పర్వతగిరి

నేడు జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ దష్ట్యా విద్యుత్ సరఫరా ను పూర్తిస్థాయిలో అందించడం కోసం సంబంధిత విద్యుత్ సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని పర్వత గిరి ఏడిఈ చంద్రమౌళి ఆయా సబ్ స్టేషన్ల విద్యుత్ సిబ్బందికి బుధవారం పలు సూచనలు చేశారు. అలాగే డ్యూటీ చాట్ ప్రకా రం సంబంధిత లైన్‌మెన్, జేఎల్ఎం, అన్‌మ్యాన్డ్ తమకు కేటాయించిన పో లింగ్ స్టేషన్లో 11కె నుంచి ఎల్‌టి వరకు సప్లై పొజిషన్ చూసుకోవాలన్నా రు. అలాగే ప్రాపర్ వైరింగ్ ని కూడా తనిఖీ చేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పైఅధికా రుల కు తెలియజేయాలని చెప్పారు.విద్యుత్ ఏఈలు, సిబ్బంది సంబంధిత ఎన్నిక ల నిర్వహణ అధికారితో కూడా అందుబాటులో ఉంటూ మీ యొక్క డ్యూటీని విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఆటంకం లేకుండా ఈవీఎం లు వెళ్లే వరకు సమర్థవంతంగా నిర్వహించాలని పలు సూచనలు చేశారు.

రాయపర్తిలో పోలింగ్‌కు సర్వం సన్నద్ధం

- పోలింగ్ కేంద్రాల్లో పోలీసులతో పకడ్బందీ పహారా
- ఓటర్లకు త్రాగునీరు, వీల్ చైర్లు, నిత్యవసర వైద్యం ఏర్పాటు

నవతెలంగాణ-రాయపర్తి



శాసనసభ ఎన్నికల కోసం బుధవారం యంత్రాంగం సిద్ధమైంది. పోలింగ్ కేంద్రాలవద్ద బందోబస్తుతో ఆయా ప్రాంతాల్లో గట్టి నిఘాపెట్టారు. మండలంలో 43వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది మంది ఓటర్లు ఉండగా వీరిలో 21 వేల 952 మంది పురుషులు, 21 వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు మంది మహిళా ఓటర్లు ఉండగా 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సుమారు 260 మంది పోలింగ్ సిబ్బంది ఈవీఎంలు, తదితర పోలింగ్ సరంజమాతో పోలింగ్ కేంద్రాలకు విచ్చేశారు. 156 మంది పోలీసులు పకడ్బందీ పహార కాస్తున్నారు. మండలం వైశాల్యం 212. 45 చదరపు కిలోమీటర్లు కాగా స్థానిక పోలీసులతో పాటు అదనపు బలగాలు శాంతి భద్రతలకై గస్తీ కాస్తున్నారు. సమస్యాత్మక కేంద్రాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసిన అధికారులు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించారు. 80ఏళ్ల పైబడిన వద్దులు, 40శాతం పైగా వైకల్యం ఉన్న వారికోసం వీల్ చైర్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్ల కోసం త్రాగునీరు, నిత్యవసర వైద్యంవంటివి ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలుకానుండగా అంతకంటే 90నిమిషాల ముందు పోలింగ్ సిబ్బంది మాక్‌పోలింగ్ నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. 5 గంటల లోపు పోలింగ్ కేంద్రం దగ్గర క్యూలో నిలబడితే మాత్రం ఓటువేసేందుకు అనుమతి ఇస్తారు. కనుక ఎన్నికల నియామవళి ప్రకారం సాయంత్రం 5 గంటలలోపే పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

నెక్కొండలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



నెక్కొండ : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలో పోలింగ్ కోసం కేంద్రాల్లో ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో-103లో నెక్కొండ మండలంలో 44939 ఓటర్లు ఉండగా అందులో స్త్రీలు 22722 ఓటర్లు, పురుషులు 22217 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నెక్కొండ మండలంలోని 39 గ్రామపంచాయతీల్లోని ఓటర్ల కోసం 25 పోలీంగ్ కేంద్రాల్లో 54 పోలీంగ్ బూత్‌లను ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు. నెక్కొండ మండలంలో 7సమ్మస్యాత్మక పోలీంగ్ కేంద్రాలు అలంఖానిపేట, తోపనపల్లి, ఒడ్లవాడ, నెక్కొండ, ముదిగొండ, చంద్రుగొండ, నాగారం గ్రామాలను గుర్తించామని, ఆయా పోలింగ్ కేంద్రాల పోలీసు సిబ్బంది పెంచి పటీష్టంగా బందోబస్తు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏసీపీఅధికారి ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వాహణ సాగుతుందన్నారు. నెక్కొండ మండలంలో పోలింగ్ కేంద్రాలను 8 సెక్టార్లుగా విభజించి అధికారులు పోలింగ్ సరళిని పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. నెక్కొండలో 212చ 213తోపాటు 232నుంచి 283 పోలింగ్ బూత్ వరకు 54 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు.

పోలింగ్ సామాగ్రి, సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకుని సిబ్బంది ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సెక్టార్ అధికారి పి.శ్రీనివాస్ చెప్పారు. నెక్కొండలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 5 పోలింగ్ బూత్, బాలికల ప్రాథమిక పాఠశాలలో రెండు పోలింగ్ బూతులకు కావాల్సిన విద్యుత్, తాగునీటి, బోజన వసతులను గ్రామపంచాయతీ కార్యదర్శి సదానందం ఏర్పాట్లు చేశారు.

ఓటు హక్కు విధిగా వినియోగించుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

నేడు జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బాగంగా మండలం లో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నిబంధనలు పాటిస్తూ తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఎన్నికల నియమావళి ప్రకారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు వేసి పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్య తగినచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ప్రశాంత పోలింగ్‌కు సకల ఏర్పాట్లు



- పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు
- ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని పి.ప్రావీణ్య పేర్కొన్నారు.మంగళవారం ఏనుమాముల మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన డి ఆర్ సి కేంద్రాల ద్వారా వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు, నర్సంపేట నియో జకవర్గానికి సంబంధించిన పోలింగ్ మెటీరియల్ నర్సంపేట మార్కెట్‌యార్డ్ డీఆర్‌సీ సెంటర్ ద్వారా పోలీస్ భద్రత వాహనాలలో ఈవీఎం లతో సెక్టోరల్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారు లతో ఆయా పోలింగ్ కేంద్రాలకు ప్రశాంతంగా తరలించడం జరిగిందన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 791 పోలింగ్ కేంద్రాలలో 7లక్షల 56 వేల 608 ఓటర్లు ప్రశాంత వాతావర ణంలో తమఓటు హక్కు వినియోగించుకునేం దుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 161 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్‌తో పాటు అధిక భద్రత సిబ్బందిని ఏర్పాటు చేశామని, 1506 మైక్రో అబ్జర్వర్లను, 963 పోలింగ్ ఆఫీసర్లు, 959 సహాయ పోలింగ్ అధికారులు, 1929 ఇతర పోలింగ్ అధికారులద్వారా పోలింగ్ నిర్వహిస్తామన్నారు. మూడు నియోజకవర్గాలకు 1629 బ్యాలెట్ యూనిట్లు 987 కంట్రోల్ యూనిట్లు 1107 వివి ప్యాట్లు కేటాయించి కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు.

జిల్లాలో 15 మహిళల ద్వారా నిర్వహించే మహిళ పోలింగ్ కేంద్రాలు, మూడు దివ్యాంగుల పోలింగ్ కేంద్రాలు, 15 మోడల్ పోలింగ్ కేంద్రాలు, మూడు యువ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నవంబర్ 30న జరిగే పోలింగ్ లో పాల్గొనేందు కు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించా మని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. వీరికి సహాయార్థం 18 ఏళ్లలోపు గల 800 మంది విద్యార్థుల సేవలు వినియో గించు కొంటున్నామని అన్నా రు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్‌శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిం చామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోద వుతుందని కలెక్టర్ ఆశాభా వం వ్యక్తం చేశారు.

ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగిం చుకోవాలని కలెక్టర్ కోరారు.

తూర్పులో యధేచ్ఛగా ఓట్లకు నోట్లపంపిణీ



- ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ డబ్బులతో ఆశ
- పైసల పంపిణీలో చేతివాటం ప్రదర్శిస్తున్న ఇంచార్జీలు
- కానరాని ఎన్నికల ఫ్లైయింగ్‌స్క్వాడ్, అధికారులు



నవతెలంగాణ-మట్టెవాడ

నోటు పంపిణీ తో ఓటరు నోటికి కట్టడి చేసేలా పార్టీలు ప్రలోబలపర్వానికి తెరలేపాయి. ఎన్నికల ప్రచారం ముగిసిన రోజు రాత్రి ప్రజలకు మందుతో విందులు ఇచ్చిన వివిధపార్టీల అభ్యర్థులు బుధవారం రాత్రి పగలు అనేతేడా లేకుండా నోట్ల పంపిణీని ఎదుచ్చగా నిర్వహించారు. తూర్పు నియోజకవర్గంలో బరిలో ఉన్న ప్రధాన పార్టీలైన బిజెపి కాంగ్రెస్ బారాస లు ఓటరును ప్రసన్నం చేసుకునేందుకు ఏరియాల వారీగా రూ.3వేలు, రూ.2 వేలు, రూ.1000ల వంతున పంపిణీ నిర్విరామంగా కొనసాగిస్తున్నాఎన్నికల అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ గాని అటువైపు వచ్చిన పాపాన పోలేదు. తూర్పు నియోజకవర్గంలోని కరీమాబాద్, రంగసాయిపేట, శంభునిపేట, ఖిలావరంగల్, శివనగర్, కాశిబుగ్గ, దేశాయిపేట, కొత్తవాడల్లో ప్రధానపార్టీల అభ్యర్థులు ఓటర్లకు డబ్బులను ధారాళంగా పంపిణీ చేశారు. అయితే చేతులు మారుతున్న నోట్లు, వివిధ పార్టీల నాయకుల పంపిణీ తీరు పట్ల కొన్ని డివిజన్లలో మహిళ ఓటర్లు బహిరంగంగానే డివిజన్ ఇన్చార్జిలు, పోలింగ్ బూత్ ఏజెంట్లను తిట్టిపోశారు. 23వ డివిజన్లో ప్రతిపక్షపార్టీకి చెందిన డివిజన్ నాయకుడి ఆధ్వర్యంలో నోట్ల పంపిణీలో తేడాలు చేస్తూ ఓటర్లకు ఇవ్వకుండానే ఇచ్చానని టోపీ పెట్టడంతో బదనాం చేస్తావ్ ఎందుకని ఓటర్లు పట్టుకొని మరీ గట్టిగా నిలదీస్తుండడంతో పెద్ద ఎత్తున రాద్ధాంతం జరుగుతున్నా పక్కనే ఉన్న ప్రధాన రహదారిపై ఫ్లయింగ్ స్క్వాడ్ పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ ప్రలోభాల్లో కూడా ప్రతి పక్ష పార్టీలైన కాంగ్రెస్ రూ.2 వేలు, బీజేపీలు రూ.1000 లు, అధికార బీఆర్ఎస్ నాయకులు రూ.2 వేలు పంచుతూ డివిజన్లను జాతరాల తలపించారు. డబ్బుల కోసం ఓటర్లు జాగారం చేస్తూ పడిగాపులుకాశారు.

నోట్లు పంచేవారు కూడా డివిజన్ వారిగా పదిమందిని ఎంపిక చేసి ఒక్కొక్కరి దగ్గర రూ.50వేలు ఉంచి పైలట్ వ్యవస్థను ఏర్పాటు చేస్తూ ఎవరికీ అనుమానం రాకుండా ఓటరు ఇళ్లలోకి వెళ్లి మరి డబ్బులు ఇచ్చి దర్జాగా బయటకు వస్తున్న ఘటనలు ఎక్కడబడితే అక్కడ కనిపిస్తూనే ఉన్నాయి. డబ్బులను ఇలా కూడా పంచవచ్చా అన్న రీతిలో కనీవిని ఎరుగని రీతిలో ఆశ్చర్యానికి గురి చేస్తూ అధికారులకు చిక్కకుండా పంచడం ఈ ఎన్నికల ప్రత్యేకత. ఒకరిని మించి ఒకరు అన్న రీతిలో ముగ్గురు ప్రధాన అభ్యర్థులు నోట్ల పంపిణీ పద్ధతిలో తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుతు రాబోయే ఎన్నికలకు దిక్సూచి లా మారారు. తప్పు చేయడంలో కూడా ఒక క్రమశిక్షణను అలవాటు చేసుకుని రాబోయే ఎన్నికలకు మార్గదర్శకమయ్యారు.

ఎవరు ఎలా చేసిన ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ఓటరు దేవుని ఓటు ఎటు వేయాలో నిర్ణయం అనేది ఇప్పటికే ఖరారైంది. విజేత ఎవరనేది తేలడానికి డిసెంబర్ 3వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

స్వామి వారి కళ్యాణానికి బంగారు ఆభరణాలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో స్వయాంభూగా వేలిసిన శ్రీ జిడికంటి వీరాచల శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక మాసం బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం యూనియన్ బ్యాంకు వరంగల్ లాకర్‌లో ఉన్న శ్రీ రామచంద్రస్వామి దేవస్థానం బంగారం, వెండి ఆభరణాలు తీసుకున్నట్లు ఆలయ ఈఓ శేషు భారతి తెలిపారు. ఉత్సవ విగ్రహాలను అలంకరణ కోసం మూడు బంగారు కిరీటాలు, ఒకటి బంగారు బొజ్జ, ఒకటి బంగారు కోర మీసం, రెండు నాగ పడిగేలు యూనియన్ బ్యాంకు వరంగల్ నుంచి తీసుకున్నామని ఆలయ ఈవో భారతి పేర్కొన్నారు. వీరి వెంట ఆలయ జూనియర్ కర్మ కెకె.రాములు, కానిస్టేబుల్ నరేష్, సిబ్బంది భరత్‌లు ఉన్నారు.



పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లిన సిబ్బంది

నవతెలంగాణ-పాలకుర్తి

నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సాధారణ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ నిర్వహణ కేంద్రాలకు సిబ్బంది బుధవారం తరలి వెళ్లారు. పాలకుర్తి నియోజకవర్గంలోని 6 మండలాలలో 294 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, పాలకుర్తి నియోజకవర్గంలో 2,51,490 ఓటర్లు ఉన్నారని, పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ తెలిపారు. 36 సెక్టార్ల ద్వారా 294 పోలింగ్ కేంద్రాలకు నిర్వహణ సిబ్బంది ఈవీఎంలు, వివి ప్యాడ్‌లతో వెళ్లారని తెలిపారు. సిబ్బందికి సరిపడా వాహనాలను సమకూర్చామన్నారు. పోలింగ్ నిర్వహణ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. పోలింగ్ బందోబస్తు కోసం వచ్చిన పోలీస్ సిబ్బంది ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ వద్ద సేద తీర్చుకున్నారు. నియోజకవర్గస్థాయి పోలింగ్ నిర్వహణ అధికారులు ఏవో, ఏపీవోలకు పోలింగ్ సామాగ్రిని అందజేశారు. పోలింగ్ నిర్వహణ సందర్భంగా అధికారులు జాగ్రత్తగా ఉండాలని ఆర్వో రోహిత్ సింగ్ సూచించారు.



ఎన్నికలకు భారీ బందోబస్తు : డీసీపీ సీతారాం

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలో నేడు జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం లో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నామని జనగామ డిసిపి సీతారాం తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట ఏసీపీ రఘు చందర్ తో కలిసి ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లోని 294 బూతులలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన పోలీసు బంధ బస్సున నిర్వహించామని అన్నారు. 900 మంది పోలీసులతో పాటు సాయిధ బలగాలతో కట్టుదిట్టమైన బందోబస్తు చేపట్టామని అన్నారు. బందోబస్తులో పోలీస్, ఎక్సైజ్, రైల్వే శాఖలతో పాటు సాయుధ బలగాలను మధ్యప్రదేశ్ పోలీసులను బందోబస్తుకు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. 61 సమస్యత్మక గ్రామాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమలులో ఉందని ప్రజలు ఎవరు గుంపులు గుంపులుగా తిరగకూడదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ప్రజలు 200 మీటర్ల దూరంలో ఉండాలని, పోలింగ్ కేంద్రాలకు అతి సమీపంలో ఎవరు ఉండరాదని సూచించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల పోల్ డ్యూటీ అధికారికి ఫిట్స్



- **ఆస్పత్రికి తరలించిన వైద్య సిబ్బంది**

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ భాగంలో జిల్లా కేంద్రంలో విద్యాశాఖలో పని చేస్తున్న దేవల్బ్వర్ హేమంత్ కుమార్ అనే ఉద్యోగి ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎపీవోగా విధులు నిర్వర్తించేందుకు వచ్చిన క్రమంలో బుధవారం ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో తక్షణమే స్పందించిన 108 వైద్యులు మానస, 108 ఈఎంటీ రాజు స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం హేమంత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

ఎంపీపీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన తోట గౌతమ్ మరణించగా, బుధవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. గౌతమ్ కుటుంబానికి అండగా నిలిచి గ్రామస్తులు తోచిన ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం : ఎన్నికల అధికారి, కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

నేడు నిర్వహించి ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లాలోని మూడు నియోజకవర్గాలు (98) జనగామ, (100)పాలకుర్తి (99)స్టేషన్‌ఘనపూర్‌లలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి కార్యాలయాలు, పంపిణీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాలకు జరుగు ఎన్నికల నిర్వహణ పై తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు, ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పంపిణీ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి చేయడం జరుగుతుందని, ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది, అధికారులకు అన్నిఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతీక్షణం అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. జనగామ జనరల్ అబ్జర్వర్ పి.రమణ సరస్వతితో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో సర్వేలను సిస్టం ద్వారా ఎఫ్ఎస్టి టీంల పనితీరు, చెక్‌పోస్టుల నిర్వహణ పరిశీలించారు. నేడు జరగబోయే ఎన్నికలకు జిల్లాలో అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల సమయంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు రోహిత్ సింగ్, మురళీ కృష్ణ, రాంమూర్తి, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓట్ల రోజు...

జిల్లాలో నేడు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గురువారం ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. అందుకోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. జనగామ జిల్లాలో మొత్తం మూడు నియోజకవర్గాలు ఉండగా స్టేషన్‌ఘన్పూర్, పాలకుర్తి, జనగామ నియోజకవర్గంలో 7,37,753 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 3,67,143 మంది పురుషులు,3,70,590 మంది మహిళలు, 20 మంది థర్డ్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. జనగామ నియోజక వర్గంలో 2,37,108, ఓటర్లు ఉండగా వీరిలో 1,18,160 మంది పురుషులు, 1,18,939 మంది మహిళలు, 9 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు...

ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని 861 పోలింగ్ స్టేషన్లకు గాను 240 పోలింగ్ స్టేషన్లను పోలీసులు సమస్య ఆత్మకంగా పోలీస్ స్టేషన్లుగా ప్రకటించారు. వీటిలో జనగామ నియోజకవర్గంలో మొత్తం 277 పోలింగ్ స్టేషన్లకుగాను 177 సాధారణ పోలీస్ స్టేషన్లుగా 100 సమస్యాత్మకంగా, స్టేషన్‌ఘన్పూర్‌లో 290 పోలింగ్ స్టేషన్లకుగాను 211సాధారణ 79 సమస్యాత్మకంగా, పాలకుర్తి నియోజకవర్గంలో 294 పోలీస్ స్టేషన్లకు గాను 233 సాధారణ,61 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లుగా పోలీసులు గుర్తించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో సీసీ కెమెరాలు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు ఏర్పాటు చేశారు. జిల్లాలో నిర్వహిస్తున్న పోలింగ్ నిర్వహణకు సంబంధించి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయనున్నారు.

అసెంబ్లీ ఎన్నికల కోసం ఏర్పాట్లు పూర్తి

- **ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ**



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నేడు జరగనున్న స్టేషన్‌ఘనపూర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లను ఎన్నికల యంత్రాంగం పూర్తి చేసింది. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశారు. అనంతరం సెక్టార్, 35 రూట్ల వారీగా ఈవీఎంలు పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన బస్సులలో పోలింగ్ కేంద్రాలకు ఆర్మీ ఎస్కార్ట్‌తో చేరుకున్నారు. మైక్రో అబ్జర్వర్లు కూడా ప్రొఫార్మాలతో పోలింగ్ కేంద్ర ప్రాంతాలకు బయలుదేరారు. శాసనసభ ఎన్నిక సాధారణ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, రిటర్నింగ్ అధికారి ఆర్డీవో వాసం రామ్మూర్తి, ఏసీపీ శ్రీనివాస రావు మెటీరియల్ పంపిణీ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ పోలింగ్ రోజు నిర్వహించవలసిన విషయాలపై సూచనలు చేశారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుందని తెలిపారు. స్టేషన్‌ఘనపూర్ నియోజక వర్గంలో మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. స్టేషన్‌ఘనపూర్ పరిధిలో 9మండలాలకు గానూ, 2,49,155మందిలో ఓటర్లు ఉండగా,వారిలో 1,23,675 మంది పురుషులు, 1,25,479 మంది మహిళలు, ఒక థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు, 1396 సిబ్బంది, పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. స్టేషన్‌ఘనపూర్, తాటికొండ, ఇప్పగూడెం, చాగల్, శివునిపల్లి గ్రామాలను సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించిన అధికారులు, ఏలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలతో భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

గంజాయి స్వాధీనం, ఇద్దరి అరెస్టు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్టేషన్‌ఘనపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో 8కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరిని బుధవారం ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎక్సైజ్ అధికారి హరిప్రియ ఆదేశాను సారం రైల్వేస్టేషన్ సమీపంలో అదనపు సూపరిండెంట్ ఆర్.ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను విచారించగా వైజాగ్ నుండి ముంబాయికి గంజాయి తరలించే నిందితులుగా గుర్తించి, వారిని అదుపులోకి తీసుకుని 8కిలోల గంజాయిని, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు అబ్దుల్లాషేక్, యెహాఫూజ్ ముంబాయికి చెందినవారని తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఎస్సై మధు, ఎక్సైజ్ ఎస్సై నరేష్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

బాలయేసులో ఘనంగా ఎన్‌సీసీ డే



నవతెలంగాణ-దేవరుప్పుల

పకృతి వైపరీత్యాలకు, దేశ పరిరక్షణకు ఏలాంటి క్లిష్టమైన పరిస్థితిలోనైన సమాయమత్తంమై దేశ సేవకు ముందు వరుసలో ఎన్‌సీసీ విద్యార్థులు ముందుటారని బాలయేసు బ్రదర్ జేసురాజు అన్నారు. మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎన్‌సీసీ డే సందర్భంగా బుధవారం విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాస్టర్ క్రిష్ణ, ఖాజా, మాధవి, అనిత, విజయ లక్ష్మి, మదన్మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి : ఎస్సై దిలీప్

నవతెలంగాణ-గంగారం

ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గంగారం ఎస్సై దిలీప్ కోరారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎలక్షన్ నియమ నిబంధనల ప్రకారం 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే వేరే మండలానికి చెందిన వ్యక్తులు ఉండకూడదన్నారు. నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ సమీపంలోని పలు పోలింగ్ స్టేషన్‌లలో తమ ఓటు హక్కు కలిగిన ప్రతీ ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. గ్రామాలలో ఒకే దగ్గరగా గుంపులు గుంపులుగా చేరి ఉండకూడదని, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు ఓటర్లను ప్రభావితం చేయకూడదని, ఇలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఇతర రాష్ట్రాల నుండి ఎక్కువ సంఖ్యలో పోలీసులు వచ్చారని, ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రాజకీయ పార్టీల వారు పోలీసులకు సహకరించాలన్నారు.





పీహెచ్‌సీలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పరిధిలోని వివిధ పీహెచ్‌సీలను డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ అంబరీష్ తనిఖీలు చేశారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అంబరీష్ భూపతిపేట, అయోధ్యపురం, కొత్తగూడ, పోగుళ్లపల్లి, గంగారం, బత్తులపల్లి, కోమట్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి వ్యాధి నిరోధక పంపిణీ కార్యక్రమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీలను 12 వారాలలో నమోదు చేయాలని, అందరికీ టీడీ వ్యాక్సిన్ ఇప్పించాలని,వ్యాధి నిరోధక టీకాలు, 100% టార్గెట్ చేయాలని, అసంక్రమిత వ్యాధులు బీపీ, షుగర్,హైపర్ టెన్షన్, ప్రాథమిక స్థాయిలో గుర్తించి,చికిత్స అందించాలని సూచించారు.అదేవిధంగా దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా చికెన్‌గున్యా డెంగ్యూ ఫైలేరియా వ్యాధులను అరికట్టేందుకు ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని ఆదేశించారు. క్షయ రోగులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్షయ వ్యాధిని గుర్తించడానికి, తెమడ పరీక్ష చేయించుకోవాలని, దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా రక్తహీనత ఉన్న వాళ్లని గుర్తించి, ఐరన్ ఫోలిక్ టాబ్లెట్స్‌ను ఇప్పించాలని, ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ మురళీధర్, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డీపీఎం రుక్ముద్దీన్ పాల్గొన్నారు.

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఆర్వో అలీ

నవతెలంగాణ-చిన్నగూడూరు



నేడు జరిగే ఎన్నికలకు మండల వ్యాప్తంగా 10 గ్రామపంచాయతీలకు సంబంధించిన 12,563 మంది ఓటర్లకు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించామని అసిస్టెంట్ ఆర్వో మహబూబ్ అలీ తెలిపారు. బుధవారం మండల వ్యాప్తంగా ఎన్నికలు జరిగే 15 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మండల వ్యాప్తంగా 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్ సెంటర్లకు 12 సీసీ కెమెరాలు అమర్చినట్లు తెలిపారు.

ఎన్నారైల ప్రచారంపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు

- బీసీ సునామీ పార్టీ అభ్యర్థి చీకటి భూపాల్ గౌడ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నారైలు ప్రచారం చేయడంపై భారత ఎన్నికల కమిషన్‌కు, పాలకుర్తి రిటర్నింగ్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేసినట్లు బీసీ సునామీ పార్టీ అభ్యర్థి చీకటి భూపాల్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఎన్నారైలు ప్రచారం చేయడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. ఎన్నారైలు భారత రాజ్యాంగంలో ఎ హక్కుతో ప్రచార నిర్వహిస్తున్నారని వారికి భారత పౌరసత్వం లేదన్నారు. ప్రచారం నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎలక్షన్ కమిషన్ అధికారులు చర్యలు తీసుకోకుంటే న్యాయపరంగా ఎదుర్కొంటానని ఆయన తెలిపారు. భారత పౌరసత్వం లేని వీరిని ఇలాగే వదిలేస్తే రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా డబ్బు,మందుతో ఇలాగే వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యేడి అశోక్, పంజల యాకేందర్ గౌడ్, బొమ్మెర ఎల్లాగౌడ్, నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

12 ప్రభుత్వ గుర్తింపు కార్డులతో ఓటు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటరు సమాచార స్లిప్ అందని వారు ఓటర్ హెల్ప్ లైన్ పోర్టల్ ద్వారా చూసుకొని ఓటుహక్కువినియోగించుకోవాలన్నారు.అదేవిధంగా ఓటరు ఫోటో గుర్తింపు కార్డ్ (ఎపిక్) లేని వారు ప్రభుత్వం గుర్తించిన ఆధార్ కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్‌కార్డు, బ్యాంకు పాసుబుక్, కార్మికశాఖ వారు జారీ చేసిన ఆరోగ్య బీమా కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాన్ కార్డు, ఆర్‌జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, పెన్షన్ ధ్రువీకరణ పత్రం, ఉద్యోగులకు జారీ చేసే పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ ఉద్యోగుల గుర్తింపు కార్డు, పార్లమెంట్, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు జారీ చేసే కార్డు, దివ్యాంగులకు జారీచేసిన కార్డ్ పైన పేర్కొన్న కార్డుల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకొని ఓటు హక్కు వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక్ తెలిపారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- తహసీల్దార్ రాజు, ఎస్సై క్రాంతి కిరణ్

నవతెలంగాణ-నెల్లికుదురు







నేడు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు వివిధ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఎన్నికల నిర్వహకులు, పోలీస్ సిబ్బంది చేరుకున్నారని తహసీల్దార్ కోడిచింతల రాజు, నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ తెలిపారు. బుధవారం మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఎన్నికల సామాగ్రితో చేరుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన ఎన్నికలు నిర్వహకు ఏర్పాట్లు చేసినట్లు, ఓటర్లకు సంబంధించిన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేశామని తెలిపారు.రూట్‌నెంబర్ 28 పరిధిలో హేమలతాండ టు లక్ష్మీపురంకు 12 పోలింగ్ బూత్‌లు, రూట్ 29లో నెల్లికుదురు 10 పోలింగ్ కేంద్రాలు, రూట్ నెంబర్ 30లో రామన్నగూడెం పరిధిలో 11పోలింగ్ కేంద్రాలు, రూట్ నెంబర్ 31లో నెల్లికుదురు కాచికల్ పరిధిలో పది పోలింగ్ కేంద్రాలు, రూట్ నెంబర్ 32 నెల్లికుదురు, ఇనుగుర్తి మండలం కొన్ని గ్రామాలకు సంబంధించిన 12 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒక పిఒ, ఇద్దరు ఏపీఓలు పోలీసు సిబ్బంది ఉంటారన్నారు. 24 మంది బీఎస్ఎఫ్ పోలీసులతోపాటు 53 మంది పోలీసు, హోంగార్డులు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి వచ్చారని తెలిపారు. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతంలో 144 సెక్షన్ అమలు ఉంటుందన్నారు. నిబంధనలను ఎవరైనాఅతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నేడు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు దీనిని మీకు నచ్చిన వ్యక్తికి వేసుకునే హక్కు మీకు ఉందన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడవద్దన్నారు. ఓటు వేయడానికి వెళుతున్న క్రమంలో ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే పోలీసు శాఖకు సమాచారం అందించినట్లయితే మా సిబ్బంది చేరుకొని మీ సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిన 12 గుర్తింపు కార్డులలో ఒకటి వెంట తెచ్చుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.



30న ముగియనున్న వైన్స్‌ల గడువు

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్లో ఉన్న వైన్స్ షాపుల గడువు నవంబర్ 30న ముగియనుంది. నూతన షాపులకు ఆగస్టులో లక్కీ డ్రా నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా వైన్స్‌లలో స్టాక్ మొత్తం ఖాళీ అయింది. నవంబర్ 30న వైన్స్‌ల గడువు ముగియడంతో డిసెంబర్ 1 నుండి కొత్త వైన్స్‌లకు అనుమతి వస్తుంది. కానీ డిసెంబర్ 4వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో లక్కీ డ్రాలో కొత్త వైన్సులు దక్కించుకున్న వారు వేచి చూడాల్సి ఉంటుంది.

గ్రామాల్లో డంపింగ్...

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముందుగానే గ్రామాల్లో రహస్య ప్రదేశాల్లో మద్యం బాటిళ్ల డంపు చేసినట్లు సమాచారం. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం లభిస్తుందని పోలీసులు, ఎక్సైజ్ అధికారులు, ఎన్నికల అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

కార్తీక మాసం బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు బుధవారం రాత్రి విష్వక్సేన ఆరాధన,వాసుదేవ పుణ్యాహవాచనం, అంకురార్పణ నిర్వహించారు. ఇందులోభాగంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కే.శేషుభారతి, జూనియర్ అసిస్టెంట్ రాములు, గట్టు శ్రీనివాసాచార్యులు, విజయ సారథి,అర్చకులు ఎం.భార్గవాచార్యులు,మురళీకృష్ణమాచార్యులు, రాఘవాచార్యులు,ఆచార్యవర్చిష్,బుచ్చయ్య శర్మ, భరత్, మల్లేష్, శంకర్, రమేష్, అర్చకులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఓటు వేయడం ఎలా..? ఎవరి పాత్ర ఎంతవరకు..?

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌కు అస్త్ర, శస్త్రాలు సిద్ధమయ్యాయి. అభ్యర్థుల భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలకు కసరత్తు దాదాపు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దేశమే ఎదురుచూస్తున్న యుద్ధానికి ఇప్పటికే పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలు సమకూర్చిన అధికారులు పోలింగ్ నిర్వహణకు సమాయత్తమయ్యారు. గురువారం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల కార్యనిర్వాహక దళం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో బాధ్యత గల పౌరులుగా మనం ఓటు హక్కును వినియోగించుకుంటేనే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. ఓటు వేసే సమయంలో పరిసరాలపై అవగాహన అవసరం, అసలు పోలింగ్ కేంద్రంలో ఎంతమంది ఉంటారు..? వారు ఏం చేస్తారు..? మనకు సందేహం వస్తే ఎవరిని అడగాలి..? ఓటింగ్ యంత్రాలు ఎక్కడ ఉంటాయి..? తదితర అంశాలను ప్రస్తావిస్తూ 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం.

పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారితో పాటు సహాయ ప్రిసైడింగ్ అధికారి ఇద్దరు ఎన్నికల అధికారులు విధులు నిర్వర్తిస్తారు. పోలింగ్ కేంద్రంలో అన్ని వ్యవహారాలకు పూర్తి బాధ్యత ప్రిసైడింగ్ అధికారిదే. ఆయన నియోజకవర్గ కేంద్రం నుండి ఎన్నికల సామాగ్రి తీసుకొని ప్రత్యేక వాహనాలలో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి చేరవేస్తారు. ఓటింగ్ పూర్తయ్యాక అప్పగిస్తారు. పోలింగ్ కేంద్రంలో పర్యవేక్షణ చేస్తారు. ఓటర్ పోలింగ్ కేంద్రంలోకి వెళ్ళగానే మొదట సహాయ ప్రిసైడింగ్ అధికారి ఓటర్ గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) ఓటర్ స్లిప్పును పరిశీలించి ఓటర్ జాబితా (మార్కింగ్ కాపీ)లో నమోదు చేసుకుంటారు. అటుపై పోలింగ్ కేంద్రంలో ఉన్న ఆయా పార్టీల ఏజెంట్లకు వినిపించేలా, ఓటరు పేరు వివరాలను చదువుతారు. వెల్లడించిన వివరాలను పోలింగ్ కేంద్రంలో ఆయా పార్టీల ఏజెంట్లు నమోదు చేసుకుంటారు. ఓటు వేసేందుకు వెళ్లేటప్పుడు ఓటర్లు కింద పేర్కొన్న వాటిలో ఏదో ఒకటి తప్పనిసరిగా తమ వెంట ఉంచుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఓటరు చీటీ, ఆధార్ కార్డు, ఉపాధి హామీ కార్డు, ఓటర్‌గుర్తింపు కార్డు, పాన్ కార్డు, కార్మికుల ఆరోగ్య కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాస్ పోర్ట్, పింఛన్ ధ్రువీకరణ, బ్యాంకు పాస్ పుస్తకం, ప్రభుత్వ లేదా ప్రైవేటుఉద్యోగైతే ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు. ఓటర్‌కు చెరిగిపోని సిరా గుర్తుని పెట్టి, అనంతరం ఓటరు రిజిస్టర్‌గా వ్యవహరించే ఫామ్-17లో వివరాలు నమోదు చేసుకుంటారు. ఓటరు సంతకాన్ని తీసుకొని ఓటరు స్లిప్పును అందిస్తారు. సిరా మార్కును రూఢి చేసుకుని ఓటర్ స్లిప్పు తీసుకొని కంట్రోల్ యూనిట్‌లో బ్యాలెట్‌ను జారీచేస్తారు.అప్పుడు బిజీ లైట్ వెలగడంతో పాటు ఈవీఎంపై పచ్చ (గ్రీన్) లైట్ వెలుగుతుంది. అనంతరం ఓటరు కంపార్ట్ మెంట్‌లోకి వెళతారు. ఎంచుకున్న అభ్యర్థి గుర్తుకు ఎదురుగా ఉన్న మీటను నొక్కాలి. పక్కనే ఎడమవైపుగా ఏర్పాటు చేసిన వివి ప్యాట్‌లో ఏడు సెకండ్ల పాటు తాను వేసిన ఓటును నిర్ధారించుకునే అవకాశం వినియోగించుకుని పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వెళ్లాలి. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈవీఎంలో మూడు పరికరాలు ఉంటాయి. అవి కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ పోలింగ్ అధికారి మూడవ అధికారి వద్ద ఉంటుంది. దీన్ని ఈయనే నియంత్రిస్తూ ఉంటారు. బ్యాలెట్ యూనిట్ అంటే ఓటరు మీట నొక్కే విభాగం. దీంతోనే ఓటు హక్కు వినియోగించుకుంటారు. బ్యాలెట్ యూనిట్‌కు ఎడమవైపుగా ఏర్పాటు చేస్తారు. మీటా నొక్కిన తర్వాత సరి చూసుకోవడానికి వీలు కల్పిస్తూ ఏడు సెకండ్ల పాటు నిలిచి ఉంటుంది. తర్వాత అది కట్ అయ్యి ఎంపిక చేసిన బాక్సులో పడుతుంది. పోలింగ్ స్టేషన్‌లో ఎన్నికల సిబ్బందితో పాటు అభ్యర్థులు, ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. ఏజెంట్ లోపలకు, బయటకు వెళ్లాలన్నా ప్రిసైడింగ్ అధికారి అనుమతి తీసుకోవాలి. ఏజెంట్ పోలింగ్ ప్రారంభానికి కనీసం గంట ముందుగా కేంద్రానికి చేరుకోవాలి. ఓట్లు వేయడానికి వచ్చిన ఓటర్లను ఏజెంట్లు గుర్తించాలి. దొంగ ఓట్లు వేసేవారిని గుర్తించి ప్రిసైడింగ్ అధికారికి ఫిర్యాదు చేయడంలో వారి పాత్ర కీలకం. ఎన్నికలు ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులకు సీల్ వేసి భద్రపరిచే సమయంలో ఎన్నికల అధికారికి సహకరించాలి. పోలింగ్ ఏజెంట్ పోలింగ్ ముగిసే సమయానికి పోలింగ్ శాతాన్ని పోలింగ్ అధికారి నుంచి సేకరించాల్సి ఉంటుంది.

నవతెలంగాణ 7
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా మురళీధర్‌రావు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా మురళీధర్‌రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ సతీష్‌కుమార్ తల్లి మృతిచెందడంతో కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న మురళీధర్‌రావుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి నట్లు తెలిపారు. కాగా ఎన్నికల నేపథ్యంలో ఎవరికి ఇబ్బందులు జరగకుండా ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు.

పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, ములుగు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝులతో కలిసి ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవీఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని అన్నారు. రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 303 పోలింగ్ కేంద్రాలలో 2లక్షల 26 వేల366 ఓటర్లు ప్రశాంత వాతావరణంలో హక్కు విని యోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పని సరిగా నవంబర్ 30న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వస తులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్ళు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలి పారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్ర మాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్, ఆర్డిఓకే. సత్యపాల్ రెడ్డి, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ డిఎస్ వెంకన్న, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి : ఎన్నికల అధికారి

నవతెలంగాణ- గోవిందరావుపేట

109వ ములుగు ఎస్టి నియోజకవర్గ ఎన్నికల లో భాగంగా మండలంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి అల్లం రాజకుమార్ తెలిపారు. బుధ వారం రాజ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ మండల వ్యా ప్తంగా 24210 మంది ఓటర్లు ఓటు హక్కును వినియో గించుకోనున్నారని తెలిపారు. వీరిలో మహిళలు 12,449 కాగా పురుషులు 11759 మంది ట్రాన్స్ జెండర్ 2 ఓట్లు కలిగి ఉన్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా ఐదు రూట్లలో మూడు సెక్టార్స్ పరిధిలో 35 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని 140 మంది పోలింగ్ అధికారులు విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ సంద ర్భంగా 135 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు వీరిలో 20 మంది పార మిలిటరీ కాగా పదిమంది టి ఎస్ఎస్‌పి మిగతా జిల్లా పోలీసు సిబ్బంది ఉన్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నదని అన్నారు. ప్రజలు నలుగురి కంటే ఎక్కువ మంది ఒకచోట గుంపుగా ఉండడం గానీ మాట్లాడుకోవడం గానీ చేయరాదని అన్నారు. ఓటర్లు ఓటు హక్కును స్వచ్ఛందంగా నిర్భయంగా వినియో గించుకోవాలని సూచించారు. అందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

తెల్ల బంగారం ఇంటికి చేరేనా ?

- కూలీల కొరతతో చేల్లలోనే పత్తి
- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



విత్తనం విత్తినప్పటి నుంచి పంట చేతికొచ్చే వరకు రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. భూమిని నమ్ముకొని పంటలు సాగు చేసిన రైతులకు నష్టాలు తప్పా లాభాలు రావడం లేదు. జూన్ మొదటి వారంలోనే పత్తి విత్తుకున్న రైతులు అవి మొలకెత్తక నష్టపోయారు.పత్తి కాత,పూత దశకు చేరగానే అధిక వర్షాలతో మొక్కలు వాడి పోయాయి. ఫలితంగా ఆశించిన కాత రాలేదు. ప్రస్తుతం పత్తి చేతికి వస్తున్న కూలీల కొరత తీవ్రంగా ఉంది.పత్తి ఏరేందుకు కూలీలు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నెలరాలితే నష్టాలే..

మండలంలో 12,856 ఎకరాల్లో పత్తి సాగ వుతుంది. చెలల్లో పత్తి పగిలి పక్షం రోజులవుతుంది. పగిలిన పత్తిని చూసి రైతులు మూరిసిపోవాలా..పత్తి ఏరేందుకు కూలీల దొరక్క పోవడంతో బాధపడలా ఏమి చేయని నిచ్చాహస్థితిలో ఉన్నారు. సకాలంలో ఎరకపోతే పత్తి నెలరాలి నష్టపోయే అవకాశం ఉంది. దీంతో రైతులు కూలీల కోసం ఉదయాన్నే పల్లె బాటలు పడుతున్నారు. ఎన్నికల ప్రచారానికి కూలీలు వెళ్లడం ద్వారా సకాలంలో కూలీలు దొరక్క పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన కూలి...

మామూలుగా వ్యవసాయ పనులకు వచ్చే కూలీలకు రూ.200 నుంచి రూ.300 ఇస్తున్నారు. కానీ పత్తేరే విషయంలో కూలి రేట్లు వేరేలా ఉంటున్నాయి. గతేడాదిలో కిలో పత్తి ఏరితే రూ.5 నుంచి రూ.6 ఇచ్చారు. ఈ యేడాది కూలీల కొరత కారణంగా డిమాండ్ పెరిగింది. కిలోకు రూ.7 ఇస్తేగాని పనికి రాను అంటున్నారు. కూలీలు ఒక్కొక్క మహిళ రోజుకు 60 నుంచి 90 కిలోల వరకు పత్తి ఏరి రూ.400 నుంచి రూ.600 వరకు కూలి తీసుకుంటుంది.

మానవత్వం చాటుకున్న 'నవీన్ యాదవ్'



నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని రోడ్డుపై మంగళవారం సాయంత్రం రోడ్డుపై వ్యక్తికి ఫిట్స్ వచ్చి పడిపోయిన కొట్టుకుంటుం డగా అటు వైపుగా వెళ్తున్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోషల్ మీడియా మహాదేవపూర్ మండల ఇంచార్జ్ కాట్రేవుల నవీన్ యాదవ్ గమనించి మానవతం చాటుకున్నారు. ఆపదలో ఉన్న వ్యక్తికి సహాయం చేసిన ఆయనను పలువురు అభినందించారు.



వచ్చేశాం...

ములుగు జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం అయింది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధి కారిని ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం సాయంత్రం వరకే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందికి సామాగ్రితో చేరుకున్నారు.

నవతెలంగాణ-ములుగు



పోలింగ్‌కు సర్వం సిద్ధం

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

నెల రోజులుగా ఆయా పార్టీలు నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడగా నేటి పోలింగ్‌తో వారివారి బలాబలాలు తేలను న్నాయి. నేడు జరిగే పోలింగ్‌కు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఏటూరునాగారం మండల వ్యాప్తంగా 28 పోలింగ్ కేంద్రాలు, కన్నాయిగూడెం మండలంలో 14 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఎన్నికల అధికారులు తాసిల్దార్ సజన్ ఎంపీడీవో కుమార్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను సమకూర్చారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం వైద్య సదుపాయాలు విద్యుత్తుతోపాటు మిగిలిన అన్ని సౌకర్యాలను అధికారులు కల్పించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరగనుండడంతో పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీస్ బలగాలను ఏర్పాటు చేసి అధికారులు భద్రత చర్యలు చేపట్టారు. ఓటింగ్ సమయంలో ఓటర్లు తికమక కాకుండా బూత్ పోలింగ్ అధికారులు కూడా అంతా సిద్ధమై వచ్చినట్లు తెలిసింది.



నక్సల్స్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు

ఏటూరునాగారం మండలంలోని కొండాయి ఐలాపూర్ బాలాజీ బంధంలతోపాటు కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల కన్నాయిగూడెం ముప్పనపల్లి ఏటూరు సింగారం గ్రామాల్లో కూడా పోలీస్ బలగాలు పెద్ద ఎత్తున మోహరించి భారీ భద్రత చర్యలు చేపట్టారు. ఇప్పటినుండే అనుమానిత వ్యక్తుల్ని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని పోలింగ్ అధికారులు తెలిపారు.

ఎన్నికలకు భారీ బందోబస్తు

నవతెలంగాణ-మహాదేవపూర్

నేడు జరగబోయే ఎన్నికల్లో నేపథ్యంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ జరిగే ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో ఆరు గురు సి ఐలు, 10 మంది ఎస్ ఐలు, ఆరు సిఆర్పిఎఫ్ కంపెనీ బెటాలియన్లతో పాటు 100 మంది హెూమ్ గార్డులు, ఇతర సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నామని అన్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహాదేవపూర్ పలమల మండలాలకు సంబంధించిన గ్రామాలు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉండడంతో ఆయా ప్రాంతాలలో నిఘా పెంచామన్నారు. అటవీ ప్రాంతాలలో కూంబింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను బుధవారం అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. మండల కేంద్రంలో 8 పోలింగ్ బూత్‌లు ఉండగా ఆ ఏర్పాట్లు పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి ఎమ్మార్వో దేవేందర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు

సకల ఏర్పాట్లు పూర్తి

- భూపాలపల్లి అసెంబ్లీ పరిధిలో 317 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్
- ఓటర్లకు ,దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి
- ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద
- ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 317 పోలింగ్ కేంద్రాలను 29 సెక్టార్ లుగా విభజించామని అన్నారు. మన వద్ద 25% అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 40% అదనంగా వివిప్యాట్ లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఈవిఎం యంత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సెక్టార్ అధికారి వద్ద 2 బ్యాలెట్ యూనిట్లను,2 కంట్రోల్ యూనిట్లు, 4 వివి ప్యాట్‌లను రిజర్వ్ కేటాయించడం జరిగిందని, మాక్పోల్ సమయంలో లేదా పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎం యంత్రాలు మోరాయిస్తే, వెంటనే సెక్టార్ బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది ఉదయం సమయం లో ఫ్రెష్ అయ్యేందుకు టూత్ పేస్ట్,సబ్బులతో పాటు పని ఒత్తిడికి గురి కాకుండా మధ్యలో రిఫ్రెష్ అయ్యేందుకు వీలుగా ఆలు చిప్స్, టమాటో చిప్స్, సాల్ట్ బిస్కెట్స్ లాంటి స్నాక్స్ వారికి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోనే పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలోని అధిక పోలింగ్ శాతం నమోదయ విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నికల పరిశీలకులు సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలకు భారీ బందోబస్తు : ఎస్సై

నవతెలంగాణ-గణపురం

నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై మచ్చ సామామూర్తి తెలిపారు. బుధవారం పోలి కేంద్రాలను పరిశీలించి పోలీసులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36 కేంద్రాలకు 80 మంది పోలీసులను నియమించినట్లు ఆయన తెలిపారు. ఛత్తీస్‌ఘడ్, ఝార్ఖండ్ రాష్ట్రాల నుండి స్పెషల్ ఫోర్స్ వచ్చినట్లు తెలిపారు.

నేడే పోలింగ్

మండలంలో23వేల857 ఓటర్లు

34 పోలింగ్‌స్టేషన్లు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని నేడు గురువారం 34 పోలింగ్ స్టేషన్‌లలో 23857 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని మండల ఎన్నికల అధికారి తాసిల్దార్ లక్ష్మీరాజయ్య తెలిపారు. మహిళలు12,220, పురుషులు 11వేల635 మంది ఓటు హక్కును వినియోగం చుకోనున్నట్టు చెప్పారు. ఇప్పటికే అన్ని పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నట్టు ఆయన తెలిపారు.

నేడు జరిగే ఎన్నికలకు భారీ బందోబస్తు

- ఎన్నికల బందోబస్తుకు 2వేలకు పైగా పోలీసు బలగాలు
- ప్రత్యేకమైన వ్యూహంతో కదులుతున్న జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ - ములుగు

నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సజావుగా సాగేలా పోలీస్ శాఖ తరపున తగు అన్ని చర్యలను చేపట్టామని జిల్లా ఎస్పి గౌస్ ఆలం అన్నారు. బుదవారం ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాకు ఇప్పటికే సెంట్రల్ అర్మడ్ పోలీస్ ఫోర్స్ బలగాలు 19 కంపెనీలలో 1300 మంది విచ్చేసారు. జిల్లా పోలీసు విభాగంలో 650 మంది చతిస్గడ్ రాష్ట్రం నుండి హెూంగార్డ్స్ ను 300 మందిని ఇతర డిపార్ట్మెంట్స్ నుండి 78 మందిని ఎలక్షన్ విధులకు కేటాయించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ములుగు జిల్లాలో 307 పోలింగ్ కేంద్రాలు 202 పోలింగ్ లొకేషన్స్ ఉన్నాయని అన్నారు. వీటిలో సాధారణ, సమస్యత్మక మరియు మావోయిస్టులతో హాని ఉన్న పోలింగ్ కేంద్రాలుగా విభ జించామని దానికి అనుగుణంగా భద్రత చర్యలు చేపట్టామని తెలిపారు. ములుగు జిల్లాలో వామపక్ష తీవ్రవాద ప్రాబల్యం ఎక్కువగా ఉన్నందున ఎన్నికలలో ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేకమైన యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్తున్నామని మావోయిస్టు హాని ఉన్న పోలింగ్ కేంద్రాల చుట్టూ మూడంచల భద్రత వ్యవస్థ పొందుపరిచామని దీనిలో



భాగంగా గ్రేహౌండ్స్ పార్టీ, జిల్లా స్పెషల్ పార్టీ, సెంట్రల్ అర్మడ్ రిజర్వ్ పోలిస్ ఫోర్స్‌తో గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. మారు మూల గ్రామాల్లో అటవీ ప్రాంతాల్లో ఈవీఎంల తరలింపులో భాగంగా ఎటువంటి ఆటంకం రాకుండా రోడ్డు ఓపెనింగ్ పార్టీలచే తనిఖీలు చేపట్టామని తెలపారు. వాటితో పాటు ఆకస్మిక వాహనాల తనిఖీ, బైక్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా స్ట్రైకింగ్ ఫోర్స్‌ను 10 టీములుగా విభజించామని అన్నారు. వీటిలో భాగంగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీంతో పాటు అనుకోని సంఘటన సంభవిస్తే దాన్ని ప్రతిఘటించేలా క్విక్ రియాక్షన్ టీంను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటికే ప్రతి ఒక్క టీం విధులు సమర్థవంతంగా నిర్వహిస్తుందని ఎస్పీ తెలిపారు.

ప్రతి పౌరుడు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

- జయశంకర్ భూపాలపల్లి
- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని, ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకావాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో సుమారు 2000 మంది, ఛత్తీస్‌ఘడ్ హెూంగార్డులు, సిఆర్పిఎఫ్, జిల్లా పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో భూపాలపల్లి, మంథని నియోజక వర్గాలు ఉన్నాయని అన్నారు. బందోబస్తే లో భాగంగా ప్రత్యేక పెట్రోలింగ్, పార్టీలు, రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్, స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్,10 సిఆర్పిఎఫ్ కంపెనీల కేంద్ర బలగాల



ను, జిల్లా పోలీసుల సేవలను వినియోగిస్తున్నామని చెప్పారు. ఎలాంటి ఘటనలు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 405 పోలింగ్ స్టేషనులు ఉన్నాయని, ఇందులో మావోయిస్ట్ ప్రభావిత పోలింగ్ స్టేషన్లు 76, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 102 ఉన్నాయన్నారు. మావోయిస్ట్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రశాంత పోలింగ్ నిర్వహణ కోసం అదనపు పోలిసు బలగాలను మోహరించామని పేర్కొన్నారు. పటిష్ట భద్రత మధ్య ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలలకు తరలిస్తున్నామని అన్నారు. ఎన్నికల సందర్భంగా 2 అంతర్ రాష్ట్ర, 3 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా చట్ట వ్యతిరేఖ చర్యలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై కఠినంగా ఉన్నామన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు జిలాల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘన కేసులు 18 నమోదు కావడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు, పోలీసులకు సహకరిస్తూ ఎన్నికలను పండగగా జరపుకోవాలని, ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికల నియమావళి పాటిస్తూ, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు పంచరాదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

గొత్తికోయగూడెంను ఎస్సై సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా పలిమెల మండలంలోని ముకునూర్‌లోని గొత్తికోయగూడెంను పలిమెల ఎస్సై తమాషా రెడ్డి బుధవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ కొత్త వారిని గానీ, అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించవద్దని అన్నారు. కొత్త వారి సమాచారం తప్పకుండా పోలీస్ వారికి అందించాలని సూచించారు. అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



అని అన్నారు. మావోయిస్టులకు సహాయం చేయడం ఆశ్రయం ఇవ్వడం నేరమన్నారు. సివిల్, టిఎస్‌పి పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

కేసీఆర్ హయాంలోనే సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసీఆర్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శాయంపేట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అన్నారు. నిరుపేద వర్గాలను గుర్తించి ఆసరా పింఛన్లు, ఆడపిల్లల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, రైతులకు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటు, రుణమాఫీ, సాగునీరు అందజేశారని గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే గండ్రను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీను, నాయకుల తోట శరబంధం, పెంబర్తి మొగిలి, సాంబయ్య పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చర్యలు



- **కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు షణ్ముగ రాజన్**

నవతెలంగాణ-వరంగల్

పోలింగ్ ప్రక్రియ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు షణ్ముగ రాజన్ అన్నారు. బుధవారం ఎనుమముల మార్కెట్ యార్డ్‌లో కొనసాగుతున్న డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, ఆర్ఓ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ ఓ షేక్ రిజ్వాన్ భాషా ఎన్నికల నిర్వ హణ ఏర్పాట్లను గురించి తెలియజేస్తూ సాధారణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం పోలింగ్ నిర్వహించుటకు జిల్లాఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, నేడు ఉదయం 7నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించు కోవచ్చునని, వరంగల్ (తూర్పు)నియోజక వర్గం లో మొత్తం 29 మంది అభ్యర్థులు ఎన్నికలబరిలో ఉన్నారని ఓటింగ్ ప్రశాంతంగా జరుగుటకు పొలిటికల్ పార్టీలు,ప్రజలు సహకరించాలని, నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2, 54,641 మంది కలరని, అందులో పురుషులు 1,24,493, మహిళలు 1,29,810, ఉన్నారని, బుధవారం రోజున మార్కెట్ యార్డు గోదాం 11 లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఈవిఎంలు, వివిప్యాట్ల పంపిణీ ఏర్పాట్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, మొత్తం సెక్టార్లు 21, అందులో 3 రిజర్వు అని,17 రూట్‌లలో పోలింగ్ సిబ్బంది తో పాటు ఈవీఎం, వీవీప్యాట్‌లను సంబంధిత పోలింగ్ కేంద్రాలకు పోలీసు భద్రతతో తరలించడం జరిగిందని,230 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, 57 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు,110 మంది మైక్రో అబ్జర్వర్ల్ ను అలాట్ చేయడం జరిగిందని, పోలిం గ్ అధికారులు 264, సహాయపోలింగ్ అధికారులు 264, అదనపు పోలింగ్ అధికారులు 528 ఉన్నారని అన్నారు. మొత్తం పోలింగ్ సిబ్బంది 1056 ఉన్నారని అన్నారు. పోలింగ్‌కు 575 బ్యాలెట్ యూనిట్స్,287 కంట్రోల్ యూనిట్స్, వీవీప్యాట్‌లు 322 లు వినియోగించడం జరుగుతుందని,నియోజక వర్గం లో 5 చొప్పున మోడల్ పోలింగ్ కేంద్రాలను,5 మహిళ పోలింగ్ కేంద్రాలు,1 పి డబ్ల్యు డి పోలింగ్ కేంద్రం, 1 యూత్ పోలింగ్ కేంద్రం లను ఏర్పాటు చేయడం జరిగిందని రిట ర్నింగ్ అధికారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వాసుచంద్ర, సెక్రెటరీ విజయలక్ష్మి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఇక్బాల్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట ఓటరు రూటే.. సపరేటు...!

- **స్థానిక అంశాలే అభ్యర్థుల భవితవ్యంపై ప్రభావం**
- **కీలకమైన ఓటర్లే అధికార పార్టీకి అండా..!**
- **నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,32,179**

నవతెలంగాణ-నర్సంపేట

అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గ ఓటర్ల రూటే సపరేట్‌గా కన్పిస్తుంది..ఈ నెల 28 వరకు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఓటర్లు కరుణించాలని వివిధ పద్ధతుల్లో ప్రచారం సాగించారు. మొత్తంగా 16 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్ల మన్నలను చూరగొనేందుకు నానా పాట్లు పడడం కన్పించింది. ఇక ఓటర్లను ఆకర్శించడం.. ఆలోచింపజేయడంలో అభ్యర్థులు తమ అస్త్రాలను ప్రయోగించడంలో ఎవరికి వారే సఫలీకృతం మైయ్యారనే చెప్పాలి. ఇదిలా ఉంటే ఈ ఎన్నికల్లో పార్టీ మెనిఫెస్టోల్లోని హామీల కన్నా నియోజకవర్గ సమస్యలు..స్థానిక అంశాలపైనే ప్రజలు ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్లు కన్పిస్తుంది. పాకాల, రంగయ్య చెరువుల్లోకి గోదావరి జలాలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు, జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల ప్రధాన అంశాలుగా తెరమీద విన్పించాయి. దీంతో పాటు అటవీ హక్కుల పత్రాల పంపిణీ, రోడ్లు ఇతర మౌళిక సౌకర్యాలు వంటి అంశాలు అధికార పార్టీ అభ్యర్థి ప్రచారంలో బలంగా విన్పించడం జనం దృష్టి ప్రత్యేకంగా మళ్లినట్లు తెల్సుతుంది. మరో వైపు పోటీల్లో ఉన్న అభ్యర్థుల్లో అందుబాట్లో ఉంటూ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి కలిగి సమర్థవంతమైన సేవలను అందించగలిగే అభ్యర్థిని ఎన్నుకోవాలనే అంశం ప్రధానంగా ఓటర్లలో చర్చసాగింది. నియోజకవర్గంలో మొత్తంగా 283 పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో 2లక్షల 32 వేల 179 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,14,358 ఉండగా మహిళలు, ఇతరులు 6గురు ఉన్నారు. పురుషులతో పోల్చితే 3,457 మంది మహిళ ఓటర్లు అధికంగా ఉన్నారు.కాగా ఈ ఎన్నికల్లో యువ ఓటర్లు, వృద్ధుల ఓట్లు కీలకంగా నిలిచే అవకాశం ఉన్నట్లు



కన్పిస్తుంది. రైతుల ఓట్లు అభ్యర్థుల గెలుపు ఓటములపై తీవ్ర ప్రభావం చూపనుంది. రాజకీయ పార్టీలు రైతును కేంద్ర బిందువుగా చేసుకొని ప్రధానంగా ప్రచారాన్ని సాగించాయి. దాదాపు 50 వేల మంది రైతులు ఉన్నట్లు తెల్సుతుంది. కరెంటు అంశం మరో సారి ప్రధాన అస్త్రంగా మారే అవకాశం ఉంది. సమీప రాష్ట్రంలో సరఫరా తీరుతెన్నుల ప్రచారం రైతుల్లో బలంగా వినిపిస్తుంది. మరో వైపు ఓ పార్టీ మహిళల ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కన్పించాయి. సమీప రాష్ట్రంలో ఉచిత పథకాలు మహిళ ఓటర్లను ఆకర్శించిన తీరులో ఇక్కడి మహిళలల్లో చర్చ సాగినట్లు కానరాలేదు. ఈ తంత్రం ఏవిధంగా ప్రభావం చూపుతుందోనే వేచి చూడాల్సింది. 18 నుంచి 19 యేండ్ల వయస్సు కలిగి ఓటర్లు 8,361 మంది ఉండగా 20 నుంచి 29 యేండ్ల వయస్సు కలిగిన యువత ఓటర్లు 49,464 మంది ఉండగా 30 నుంచి 39 వయస్సు కలిగిన వారు 58,740 మంది ఉన్నారు.ఈ యువత ఓటర్లపై ప్రధాన పార్టీల అభ్యర్థులు దృష్టి సారించాయి. అభ్యర్థుల గెలుపు ఓటములపై యువత ఓట్లు తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు. 50 నుంచి 59 వయస్సు కలిగిన వారు 32,328 మంది ఉండగా మరో వైపు 60 నుంచి 69 వయస్సు కలిగిన వారు 21,546 ఓటర్లు ఉన్నారు. 70 నుంచి 79 వయస్సు కలిగిన వారు 11,900లు ఉండగా 80 నుంచి 89 వయస్సు కలిగిన వారు 2,340 మంది ఉన్నట్లు ఓటరు జాబితాలో పేర్కొన్నారు. మరో 600ల మంది 80 వయస్సుపైగా ఉన్నారు. ఇందులో అత్యధికులు ఆసరా పింఛన్ లబ్దిదారులు, రైతు బంధు లబ్దిదారులు ఉన్నారు. నియోజకవర్గంలోని 6 మండలాలలో 283 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయి. దుగ్గొండిలో 49 పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో 36,276 ఓటర్లలో పురుషులు 17,979 ఉండగా మహిళలు18,297 ఉన్నారు. నల్లబెల్లిలో 38 పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో 30,457 ఓటర్లు ఉండగా పురుషులు 15,035, మహిళలు 15,422 మంది, ఖానాపురంలో 30 పీఎస్‌ల పరిధిలో 27,478 ఓటర్లు ఉండగా పురుషులు 13,496, మహిళలు 13,980 మంది, నర్సంపేట మండలంలో 72 పీఎస్‌ల పరిధిలో 61,755 ఓటర్లలో పురుషులు 30,018, మహిళలు 31,734 మంది ఉన్నారు. చెన్నారావుపేటలో 40 పీఎస్‌ల పరిధిలో 31,273 ఓటర్లలో 15,612 మంది పురుషులు, 15,660మంది ఉన్నారు. నెక్కొండలో 54 పీఎస్‌ల పరిధిలో 44,940 ఓటర్లు ఉండగా పురుషులు 22,217, మహిళలు 22,722 మంది ఉన్నారు. ఇతరులు 6గురు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పోలీసుల పటిష్ట బందోబస్తు : ఏసీపీ కిషోర్‌కుమార్

నవతెలంగాణ-పరకాల

నేడు జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలీస్ పటిష్ట బందోబస్తు నిర్వహణ ఏర్పాట్లు చేసినట్లు ఎసిపి కిషోర్ కుమార్ అన్నారు .బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర బలగాలకు ఎన్నికల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గట్టిబందోబస్తు చర్యలు చేపట్టాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజక వర్గంలో మొత్తం 239 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 11 సమసాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వాటి పట్ల అధికారులు ఉదయం ఏడు గంటలకు ప్రారంభమయ్యే ఎన్నికల నిర్వహణ సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ సమయంలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మనదని అందుకు మొత్తం పోలీస్ సిబ్బంది



444, కేంద్ర బలగాలు 220 ఏర్పాటు చేసి నియోజక వర్గం లోని సబ్ డివిజన్ పరిధి ప్రతి మండల, ప్రతి గ్రామం, ప్రతి పోలింగ్ స్టేషన్లో ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి గొడవలులేకుండా, ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. మరి ముఖ్యంగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక నజర్ పెట్టాలని సంబంధిత పోలీసుఅధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో సీఐ వెంకటరత్నం, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, కేంద్ర పోలీస్ బలగాలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటుతోనే బుద్ధి చెప్పాలి : బాసాని



నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, 108 అంబులెన్స్ సౌకర్యం, ఏకకాలంలో రైతులకు రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందించామని గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి జిఎస్ఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, నాయకులు మారపల్లి బుజ్జన్న, చిందం రవి, రమేష్ గుప్తా, పసునూటి రమేష్, సిపిఐ నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్ పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,380	▲	820
22 క్యారెట్లు	58,100	▲	750
కిలో వెండి	82,200	▲	700



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 86
రిటైల్ (లైవ్)	రూ. 108
స్కిన్‌తో	రూ. 157
స్కిన్‌లెస్	రూ. 178

అన్నదాతలే నిర్ణేతలు !

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ సహా ఐదు రాష్ట్రాల శాసనసభల ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెల్లడవుతాయి. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ మరోసారి విజయం సాధిస్తుందని, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగినా...అక్కడ కూడా కాంగ్రెస్‌కే కొంత మొగ్గు ఉన్నదని ఒపీనియన్స్ పోల్స్, మీడియా సంస్థలు అంచనా వేస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఎదురు దెబ్బలు తినడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ ప్రధాన కారణం మాత్రం అన్నదాతల ఆగ్రహమే. మధ్యప్రదేశ్‌లో రైతులు అనేక రకాల ఒత్తిడులు, సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా వ్యవసాయ రంగం రానురానూ కుదేలవుతోంది.

ఈ రెండు అంశాలే కీలకం

రైతులు తమ వ్యవసాయోత్పత్తులను విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందుతున్నారా లేదా అనే విషయాన్ని బట్టి వారి ఆర్థిక స్థితిగతులను అంచనా వేయవచ్చు. వరి, గోధుమ వంటి ముఖ్యమైన పంటలకు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పీ) నిర్ణయిస్తుంది. అయితే ఇవి రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్న ధరల కంటే తక్కువగా ఉంటున్నాయి. ఇక రెండో విషయమేమంటే ప్రభుత్వ సంస్థలు రైతుల నుండి తగినంత పంట ఉత్పత్తులను సేకరిస్తున్నాయా లేదా అనేది. ఎందుకంటే ప్రైవేటు వ్యక్తులు, వ్యాపారులు ఎంఎస్‌పీ కంటే తక్కువకే వాటిని కొనుగోలు చేస్తారు. కాబట్టి ప్రభుత్వం గరిష్ట స్థాయిలో పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తే రైతులు ఆర్థికంగా ప్రయోజనం పొందుతారు.

ఎన్నికలు జరిగిన నాలుగు ప్రధాన రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అనుసరించిన సేకరణ విధానాలను పరిశీలించడం అవసరం. ఈ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నేరుగా సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నాయి. ఆ విధంగా కొనుగోలు చేసిన ఆహార ధాన్యాలను ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం వినియోగిస్తున్నాయి. అల్పాదాయ వర్గాలకు సరఫరా చేయగా మిగిలిన ఆహార ధాన్యాలను ఎఫ్‌సీఐకి అందజేస్తున్నాయి.

మధ్యప్రదేశ్‌లో అలా...

మధ్యప్రదేశ్ విషయానికి వస్తే 2019 -20 వరకూ సగటున సంవత్సరానికి 64-73 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు సేకరించింది. కోవిడ్ సమయంలో అంటే 2020- 21, 2021-22లో రెండు సంవత్సరాల పాటు సేకరించిన గోధుమలు రెట్టింపై 129 లక్షల మెట్రిక్ టన్నుల కు చేరాయి. ఆ సమయం లో అదో సంచలనం. గోధుమ సేకరణలో పంజాబ్ ను సైతం మధ్యప్రదేశ్ దాటేసింది. అయితే 2022-23లో గోధుమల కొనుగోలు ఒక్కసారిగా 56 లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయింది. గోధుమలను ఎగుమతి చేస్తే లాభదాయక ధరలు పొందవచ్చు నంటూ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఉన్న బీజేపీ ప్రభుత్వాలు ఊదరగొట్టాయి. దీంతో ఈ మాటలు నమ్మిన రైతులు ప్రభుత్వ సంస్థలకు గోధుమలను విక్రయించేందుకు సుముఖత చూపలేదు. కానీ జరిగిందేమిటి? కేంద్రం గోధుమ ఎగుమతులపై నిషేధం విధించింది. దీంతో రైతులు లేదా వ్యాపారుల వద్ద నిల్వలు పేరుకుపోయాయి.

2023-24లో గోధుమ సేకరణ కొంత మెరుగుపడి 71 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. అయినప్పటికీ రెండు సంవత్సరాల క్రితం జరిగిన సేకరణతో పోలిస్తే ఇప్పటికీ 45% తక్కువగానే ఉంది. ఈ పరిణా మాల కారణంగా ప్రభుత్వ పని తీరుపై రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నా రు. మార్కెట్ ధర, ఎంఎస్‌పీ మధ్య వ్యత్యాసానికి పరిహారంగా ప్రభుత్వం ప్రకటించిన పథకాలు, కార్యక్రమాల అమలు కూడా ఆశాజనకంగా లేదు.

ఛత్తీస్‌గఢ్‌లో ఇలా...

అదే సమయంలో మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లో ధాన్యం సేకరణ నిలకడగా పెరిగింది. 2018-19లో 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా 2022-23లో 88 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ జరిగింది. దీనికితోడు ధాన్యానికి ప్రకటించిన ఎంఎస్‌పీ కంటే క్వింటాలుకు రూ.600 అదనంగా చెల్లించింది. ఇన్‌పుట్ సబ్సిడీగా రైతులకు ఎకరానికి రూ.9,000 అందజేసింది. దీనర్థం రైతుల కష్టాలన్నీ గట్టెక్కాయని కాదు. కానీ వారికి కొంత ఊరట లభించింది. ప్రభుత్వం అనుసరించిన ఈ విధానాల వల్లే రైతన్నలు భూపేష్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు పలికారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

రాజస్థాన్‌లో కనిపించిన అసంతృప్తి

ఇక రాజస్థాన్ విషయానికి వస్తే అక్కడ నీటిపారుదల సౌకర్యాలు బాగా మెరుగుపడ్డాయి. ఫలితంగా దిగుబడులు పెరిగాయి. అయినప్పటికీ తక్కువ నీరు అవసరమయ్యే ముతక తృణ ధాన్యాల పంటల సాగు గణనీయంగా ఉంది. కానీ రాష్ట్రంలో జొన్నలు, పెసలు వంటి తృణధాన్యాల సేకరణ చాలా తక్కువగా జరుగుతోంది. కోవిడ్ సమయంలో కొనుగోళ్లు గరిష్ట స్థాయికి చేరినప్పటికీ ఆ తర్వాత పరిస్థితి షరా మామూలుగానే ఉంది. 2023లో గోధుమ సేకరణ జరగనే లేదు.

సేకరణ బాగానే ఉంది కానీ...

తెలంగాణ విషయానికి వస్తే కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ధాన్యం సేకరణ గణనీయంగా పెరిగింది. 2014-15లో కేవలం 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ మాత్రమే జరగ్గా 2022-23 నాటికి 132 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు కూడా బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచాయి. అయితే అవినీతి, బంధుప్రీతి, అట్టడుగు వర్గాల పట్ల నిర్లక్ష్యం వంటి అంశాలు ఆ పార్టీ విజయానికి ప్రతిబంధకంగా మారాయి. బీఆర్ఎస్ పాలనలో భూమి లేని పేదలు, కౌలు రైతులు, దళితులు, ఆదివాసీలు నిరాదరణకు గురయ్యారు. ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వానికి మంచి పేరే వస్తున్నప్పటికీ మిగిలిన అంశాల్లో దాని పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి గూడుకట్టుకుంది.

ఏదేమైనా ఆయా రాష్ట్రాల్లో పార్టీల భవితవ్యాన్ని నిర్ణయించడంలో అన్నదాతలు కీలక పాత్ర పోషించారనే చెప్పాలి. ఎంఎస్‌పీని, ఆహారధాన్యాల సేకరణను పెంచాలని, ఉత్పత్తి ఖర్చును తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు చేస్తున్న ఆందోళనలు ప్రజల్లో అవగాహన పెంచాయి. ఇది ఓటింగ్‌లో ప్రతిబింబిస్తుందని అంచనా. రైతు, కార్మిక సంఘాలు మూడు రోజుల పాటు జిల్లా కేంద్రాలు, రాష్ట్రాల రాజధానుల్లో జరిపిన 'మహాపడావ్'లు విజయవంతమయ్యాయి. ప్రజల్లో చైతన్యం కలిగించాయి.

2023-24లో మాత్రం కేవలం నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారు. అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అనేక ఇతర సానుకూలతలు ఉన్నప్పటికీ రైతులు మాత్రం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అటు పారిశ్రామిక కార్మికులదీ అదే దారి. రాజస్థాన్‌లో పని పరిస్థితులు దారుణంగా ఉన్నాయి.

వేతనాలు కూడా తక్కువే. రాష్ట్రంలో అంతకుముందున్న బీజేపీ ప్రభుత్వం అమలు చేసిన కార్మిక చట్టాలు గెహ్లాట్ హయాంలో కూడా కొనసాగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉన్నదని వార్తలు వస్తున్నాయి.

డా ఎం.ఎస్ గోపీనాథ్‌పై ఉపా కేసును ఎత్తివేయాలి : తమ్మినేని

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

భారత్ బచావ్ సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు డా ఎం.ఎస్ గోపీనాథ్‌తోపాటు ఆయన సహచరులు రమేష్, ఎల్లయ్యపై రాష్ట్రప్రభుత్వం అక్రమంగా 'ఉపా' కేసు నమోదు చేయడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. తక్షణమే వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఈమేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ సర్కారుకు ప్రజాస్వామ్య, అభ్యుదయవాదులపై అక్రమ కేసులు పెట్టి, వారిని వేధించడం పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు మరికొందరిపై రాష్ట్ర ప్రభుత్వం ఉపా చట్టం కింద కేసు నమోదు చేయగా, తీవ్ర నిరసనలు పెల్లుబుకడంతో ఎత్తివేస్తున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. భారత్ బచావో అనే జాతీయ సంస్థను గోపీనాథ్ ఏర్పాటు చేసి అప్రజాస్వామిక, నియంతత్వ పార్టీలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారనే దుగ్ధతోనే పేలుడు పదార్థాలు సరఫరా చేసేందుకు రు.10లక్షలు తీసుకున్నారంటూ తప్పుడు ఆరోపణలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యాన్నీ, పౌరహక్కులను అణచివేయడంలో భాగమేనని వ్యాఖ్యానించారు. తక్షణమే ఉపా చట్టాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రజాస్వామికవాదులంతా ఈ చర్యలను ఖండించాలనీ, పౌరహక్కులను కాపాడుకునేందుకు ముందుకు రావాలని తమ్మినేని పిలుపునిచ్చారు.

కల్వకుర్తిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల ఘర్షణ

- ఇద్దరిపై చేయి చేసుకున్న మున్సిపల్ చైర్మెన్
- పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



నవతెలంగాణ -కల్వకుర్తి

అసెంబ్లీ ఎన్నికలకు ఒక్క రోజు ముందు కల్వకుర్తిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణ చెలరేగింది. పట్టణంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారన్న సమాచారం మేరకు బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ చైర్మెన్ సత్యం అనుచరులతో కలిసి వారి వద్దకు వెళ్లి గొడవపడ్డారు. ఈ క్రమంలో ఇరు గ్రూపుల మధ్య తోపులాట జరిగింది. మున్సిపల్ చైర్మెన్ సత్యం ఆగ్రహంతో ఊగిపోతూ మాజీ వైస్ ఎంపీపీ బొమ్మ ఆంజనేయులు, రమాకాంత్ రెడ్డిపై చెయ్యి చేసుకోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రంగంలోకి దిగి ఇరువురినీ శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అకారణంగా మాపై దాడి చేశారంటూ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు వ్యాపార సంస్థలను మూసేసి పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. మున్సిపల్ చైర్మెన్‌పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డబ్బులు పంచుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు ప్రకటించారు.

ఎలక్షన్ ఎఫెక్ట్...

- తలసేమియా రోగులకు రక్తం కొరత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తలసేమియా రోగులు రక్తం కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులు రెగ్యులర్‌గా నిర్దిష్ట సమయంలో రక్తమార్పిడి చేసుకుంటూ జీవితాన్ని కొనసాగించాల్సి ఉంటుంది. రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించి వారికి అందజేసేందుకు తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ (టీఎస్ సీఎస్) కృషి చేస్తున్నది. ఎప్పుడు టీఎస్‌సీఎస్ వద్ద 600 యూనిట్లనుంచి 700 యూనిట్ల వరకు అన్ని బ్లడ్ గ్రూపులకు చెందిన రక్తం నిల్వ ఉంటుంది. రాష్ట్రంలో నెలకొన్న ఎన్నికల సీజన్ కావడంతో రక్తదాతలు ప్రస్తుతం టీఎస్‌సీఎస్ వద్ద కేవలం 100 యూనిట్ల రక్తం మాత్రమే ఉండటం, అందులో కొన్ని బ్లడ్ గ్రూపులకు చెందిన రక్తం అసలే లేకపోవడంతో ఆందోళన నెలకొన్నది. తలసేమియా అనేది ఒక జన్యుపరమైన వ్యాధి. ఈ వ్యాధిగ్రస్తులు మిగిలిన వారి మాదిరిగా సాధారణ జీవితం గడపాలంటే వారికి తరచుగా రక్తమార్పిడి చేయాల్సి ఉంటుంది. ఎన్నికల సీజన్ లో ఆస్పత్రులు, బ్లడ్ బ్యాంకులు రక్తం కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు, తలసేమియా రోగులను ఆదుకునేందుకు స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద ఎత్తున ముందుకు రావాల్సిన అవసరమున్నది.

ఆరోగ్యంపై ప్రభావం...:డాక్టర్ సుమన్ జైన్

తలసేమియా రోగులకు సకాలంలో రక్తమార్పిడి చేయకపోతే వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ సీఈవో, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్ తెలిపారు. ఇప్పటికే రక్తం కొరతతో ఉన్న ఇబ్బందికి తోడు ఎన్నికల సీజన్‌లో ఏర్పడిన కొరత సంక్షోభాన్ని తలపించేలా ఉందన్నారు. ఈ పరిస్థితి రోగుల ఆరోగ్యాన్ని మరింత క్షీణింపజేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రక్తదాతలు ముందుకొచ్చి వారిని ఆదుకోవాలని కోరారు.

సామ్యవాద భావజాలంవైపు నిలబడ్డ చక్రవర్తి

- తంగిరాల ఉద్యోగ విరమణ సభలో నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్
- వేలాది సమీక్షలు రాసిన బహుముఖ ప్రజ్ఞాశాలి : బుక్‌హౌస్ ఎడిటర్ ఆనందాచారి
- నిబద్ధతతో సేవలందించిన తంగిరాల : న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేశ్
- ఘనంగా వీడ్కోలు పలికిన ఉద్యోగులు, సిబ్బంది



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సామ్యవాద భావజాలం వైపు నికరంగా నిలబడ్డ వ్యక్తి తంగిరాల చక్రవర్తి అని నవతెలంగాణ ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్ అన్నారు. 'బీ ఏ రోమన్.... వెన్ యూ ఆర్ ఇన్ రోమ్...' అన్నట్టుగా తంగిరాల బయట ప్రపంచంలో గడిపిన జీవితం ఎలా ఉన్నా మార్క్సిస్టు ఆర్గనైజేషన్‌లోకి వచ్చిన తర్వాత నిజమైన మార్క్సిస్టుగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజాశక్తి, నవతెలంగాణ సంస్థల్లో సుదీర్ఘకాలం సేవలందించిన ప్రూఫ్ రీడర్ తంగిరాల చక్రవర్తి గురువారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్‌హెచ్ భవన్‌లో నిర్వహించిన వీడ్కోలు సభకు సుధాభాస్కర్ అధ్యక్షత వహించారు. ప్రజాశక్తి, నవతెలంగాణ సంస్థలకు తంగిరాల అందించిన సేవలను ఆయన కొనియాడారు. బుక్‌హౌస్ సంపాదకులు కె.ఆనందాచారి ముఖ్య వక్తగా ప్రసంగిస్తూ... తెలుగు సాహితీ, కళా రంగాల్లో తంగిరాల బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. 60కి పైగా పుస్తకాలు రాయడంతోపాటు వేలాది పుస్తకాలకు సమీక్షలు రాశారని తెలిపారు. అక్కినేని నాగేశ్వరరావు, మోటూరి హనుమంతరావు, నండూరి ప్రసాదరావు లాంటి నాటితరం ప్రముఖులు, నేతల నుంచి నేటి తరం వరకూ అందరితో మమేకమైన వ్యక్తి చక్రవర్తి అని ప్రశంసించారు. తెలుగు నాటక రంగాన్ని బతికించాలనే లక్ష్యంతో 25 ఏండ్లుగా తన తండ్రి తంగిరాల కృష్ణ ప్రసాద్ పేరిట పురస్కారాలను అందిస్తున్నారని గుర్తు చేశారు. కాలంతో పోటీ పడుతూ దారి తప్పని గొప్ప రచయిత, కళాకారుడు, తంగిరాల తన ఉద్యోగ విరమణ తర్వాత కూడా వివిధ రూపాల్లో కళా, సాహిత్య, రాజకీయ రంగాల్లో సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు. న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేష్ మాట్లాడుతూ దశాబ్ద కాలానికి పైగా ప్రజాశక్తి బుక్ హౌస్, నవతెలంగాణ పత్రికల్లో వివిధ హోదాల్లో నిబద్ధతతో చక్రవర్తి తన సేవలను అందించారని తెలిపారు. ప్రజా నాట్య మండలిలో పని చేస్తున్నప్పటి నుంచి గత 25 ఏండ్లుగా ఆయనతో తనకు అనుబంధముందని గుర్తు చేసుకున్నారు. సాహిత్య కళాకారులతో ఆయనకున్న పరిచయాలు తమకు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త శాంతారావు మాట్లాడుతూ తెలుగు సాహితీ, నాటక రంగాలకు అయన చేసిన సేవలు మరవలేనివని అన్నారు. తంగిరాల మాట్లాడుతూ తనకు తల్లిదండ్రులు జన్మనిస్తే, జ్ఞానబిక్ష పెట్టింది మాత్రం సీపీఐ(ఎం) అని చెప్పారు. తాను ఉద్యోగ విరమణ చేస్తున్నప్పటికీ చివరి వరకూ తెలంగాణ సాహితి సంస్థ కోసం, పార్టీ కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నవతెలంగాణ వెబ్‌సైట్ ఇంచార్జి అనంతోజు మోహన కృష్ణ స్వాగతోపన్యాసం చేయగా, హెచ్ఆర్ మేనేజర్ నరేందర్‌రెడ్డి వందన సమర్పణ చేశారు. నవతెలంగాణ స్టేట్ బ్యూరో ఇంచార్జి బివిఎన్ పద్మరాజు, సలీమా తదితరులు తంగిరాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తంగిరాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పత్రిక ఉద్యోగులు, సిబ్బంది చక్రవర్తికి ఘనంగా వీడ్కోలు పలికారు.

వికలాంగుల పెన్షన్ లబ్దిదారుల సమావేశాలు సక్సెస్

- డాక్టర్ కె.వాసుదేవా రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ లబ్దిదారులతో నిర్వహించిన సమావేశాలు విజయవంతమైనట్టు రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ కె.వాసుదేవ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వికలాంగుల ఎదుగుదలకు బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. అక్టోబర్ 19న హైదరాబాద్‌లో ఈ పర్యటన ప్రారంభమైంది. చివరి నాలుగు రోజులు కామారెడ్డి నియోజకవర్గంలో క్లస్టర్ల వారీగా సమావేశాలు నిర్వహించి ముగించారు. బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని అనేక కుటుంబాలు చెప్పాయని తెలిపారు.

యూపీలో దారుణం

దళితుడిపై పెత్తందారీ కులాల దుశ్చర్య

బలవంతంగా మూత్రం తాగించిన వైనం

- ఆపై లైంగిక వేధింపుల అభియోగాల కింద కేసు

లక్నో : యూపీలో దళితులకు రక్షణ కరువైంది. బీజేపీ పాలనలో పెత్తందారీ కులాలు రెచ్చిపోతున్నాయి. యోగి సర్కారు కఠినంగా వ్యవహరించకపోవటంతో దళితులపై దాడులు తీవ్రమవుతున్నాయి.దళితుడిపై పెత్తందార్లు దుశ్చర్యకు పాల్పడిన ఘటన యూపీలో మరొకటి చోటు చేసుకున్నది. బాధితుడితో బలవంతంగా మూత్రం తాగిం చారు. ఇష్టం వచ్చినట్టు కొట్టారు. అంతటితో ఆగకుండా లైంగిక వేధింపుల అభియోగాల కింద సదరు దళిత బాలుడిపై తప్పుడు కేసు నమోదు చేయించారు. జౌన్‌పూర్ జిల్లాలో ఈ అమానవీయ ఘటన చోటు చేసుకున్నది.

బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 23న దళిత బాలుడిపై ఠాకూర్ సామాజిక వర్గానికి చెందిన తండ్రి, కొడుకులు, కొందరు ఇతర గుర్తు తెలియని వ్యక్తులు ఈ అమానుష ఘటనకు దిగారు. ఆ తర్వాతి రోజు బాధితుడి తండ్రి బ్రిజేశ్ గౌతమ్ ఫిర్యాదు మేరకు సుజంగంజ్ పోలీసు స్టేషన్‌లో నిందితులపై కేసు నమోదైంది. నిందితులు తన కొడుకుపై దాడి చేశారని తన ఫిర్యాదులో బ్రిజేష్ గౌతమ్ ఆరోపించాడు. నిందితులు తన కుమారుడిని కొట్టారనీ, కుల దూషణలతో దుర్భాషలాడా రనీ, గ్లాసులోని మూత్రాన్ని బలవంతంగా తాగించి, ఎడమ కనుబొమ్మను షేవ్ చేశారని గౌతమ్ ఆరోపించారు. దీంతో నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది.

అయితే, దీంతో ఆగ్రహించిన పెత్తందారీ కులస్థులు.. బాధితుడిపై తప్పుడు కేసు బనాయించారు. తమ కూతురు కాలేజీకి వెళ్తున్న సమయంలో దళిత బాలుడు(బాధితుడు) ఆమెపై అసభ్య పదజాలం ఉపయోగించి, వేధింపులకు గురి చేసేవాడనీ, అందుకే బాలుడిపై దాడికి దిగినట్టు నిందితుల్లో ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, ఈ ఆరోపణలను బాధితుడి కుటుంబీకులు తోసిపుచ్చారు. తాము చేసిన పిర్యాదుకు కౌంటర్‌గానే వారు(నిందితులు) తప్పుడు కేసులు బనాయించారని తెలిపారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు పోలీసు అధికారులు తెలిపారు. కాగా, దళితు బాలుడు గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిందితులైన పెత్తందారీ కులస్థులపై కఠిన చర్యలకు దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

పెరిగిన రైలు ప్రమాదాలు

కిందటేడాదితో పోలిస్తే 2022లో అధికం

- తొమ్మిది మరణాలు..45 మందికి గాయాలు
- రైల్వే సిబ్బంది వైఫల్యంతోనే అధికం

న్యూఢిల్లీ: తమ పాలనలో భారత రైల్వేలో గణనీయ మైన మార్పు తీసుకొచ్చామని మోడీ సర్కారు చెప్పుకుం టున్నది. అయితే, భారత్‌లో చోటు చేసుకుంటున్న రైల్వే ప్రమాదాలు కేంద్రం వాదనలు తప్పు అని రుజువు చేస్తు న్నాయి. భారత్‌లో గతేడాది కంటే ఈ ఏడాది రైల్వే ప్రమా దాలు పెరగటమే ఇందుకు నిదర్శనం. ఈ విషయాన్ని ఒక ఆంగ్ల వార్త పత్రిక తన కథనంలో వివరించింది.ఆంగ్ల వార్తపత్రిక కథనాల ప్రకారం.. గతేడాది కంటే ఈ ఏడాది భారత్‌లో రైలు ప్రమాదాలు పెరిగాయి. ఈ ప్రమాదాలు ప్రాణనష్టం, గాయాలు, రైల్వే ఆస్తి నష్టం, రైలు ట్రాఫిక్‌కు అంతరాయం వంటి తీవ్రమైన పరిణామా లతో కూడిన సంఘటనలు. అధికారిక సమాచారం ప్రకారం.. 2021-22లో రైలు ప్రమాదాల్లో తొమ్మిది మంది మరణించారు. 45 మంది గాయపడ్డారు. 2020 -21లో ఎటువంటి ప్రాణ నష్టం లేదా గాయాలు సంభ వించలేదు. 2021-22లో 35 రైలు ప్రమాదాలు జరి గాయి. 2020-21లో 21గా ఉన్నాయి. వీటిలో 26 పట్టాలు తప్పడం (2020-21లో 16), రెండు ప్రమా దాలు (2020-21లో ఒకటి), నాలుగు అగ్ని ప్రమా దాలు (2020-21లో మూడు) జరిగాయి. సంఘటనలకు గల కారణాలు చూస్తే.. రైల్వే సిబ్బంది వైఫల్యం 20 ప్రమాదాలకు దారితీసింది. పట్టాలు తప్పినవి 2021-22లో పెరిగాయి. 2020-21లో ఇలాంటి పదహారు కేసులు నమోదయ్యాయి. 2021-22లో పరికరాలు విఫలమైన నాలుగు కేసులు కూడా నమోదయ్యాయి. అంతకు ముందు సంవత్సరం ఇలా ఏదీ లేదు. భారతీయ రైల్వే చట్టంలోని సెక్షన్ 124 ప్రకారం ప్రయాణికులు మరణించినందుకు లేదా గాయపడినందుకు రైల్వే రూ. 85.88 కోట్లను పరిహారంగా చెల్లించింది. 2020-21లో చెల్లించిన రూ. 104.38 కోట్ల కంటే ఇది తక్కువ. 2017 నుంచి 2021 మధ్య రైల్వే ప్రమాదాల గురించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విశ్లేషణ ప్రకారం 2017 ప్రమాదాలు ఉన్నాయి. వీటిలో పట్టాలు తప్పినవి 1392 ప్రమాదాలు (69 శాతం). 'మానవ తప్పిదం' కంటే సంస్థాగత సమస్యలే ఈ సంఘటనలకు కారణమవుతున్నాయని వివరించింది. "భారత రైల్వే నిర్వహణ కార్యకలాపాలను వర్క్ ఫోర్స్‌లోని ఖాళీలతో, నామమాత్రపు అవుట్‌సోర్సింగ్‌తో నిర్వహించింది. భద్రతా కేటగిరీలో తగిన సిబ్బందిని నియమించేందుకు అవసర మైన చర్యలు తీసుకోలేదు. ఇది నిర్వహణ నాణ్యతపై ప్రభావం చూపుతుంది" అని కాగ్ నివేదిక పేర్కొన్నది. ట్రాక్ పునరుద్ధరణ, సిగ్నలింగ్, టెలికాం వంటి భద్రతకు సంబంధించిన కీలకమైన కార్యకలాపాలపై కేంద్ర బడ్జెట్‌లో మూలధన వ్యయం గత కొన్ని సంవత్సరాలుగా తగ్గిపోయిందని మరొక ఆంగ్ల వార్త పత్రిక తన కథనంలో వివరించటం గమనార్హం.

ఈ ఏడాదిలో కొత్త కవాచ్ లైన్లు ప్రారంభం కాలేదు : నివేదిక

న్యూఢిల్లీ: రైల్వే తన భద్రతా వ్యవస్థ కవచ్‌తో ఈ ఏడాది అక్టోబర్ వరకు ఎలాంటి కొత్త లైన్లనూ ప్రారంభించలేదు. ఈ విషయాన్ని భారతీయ రైల్వే పనితీరు నివేదిక పేర్కొన్నది. ది హిందూ బిజినెస్ లైన్ ప్రకారం, గతేడాది ఏప్రిల్-అక్టోబర్‌లో మాత్రం ఈ కవచ్ లైన్లు పది కిలోమీటర్ల మేర ఏర్పాటు కావటం గమనార్హం. ఈ ఏడాది అక్టోబర్ 31 వరకు రూ. 637 కిలోమీటర్ల లక్ష్యం ఉన్నదని పేర్కొన్నది.